




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

సోమవారం 03 నవంబర్ 2025

వైఎస్ఆర్ కడప

పేజీలు - 08




# ఆ రోడ్లకు.. మోక్షమేదీ?

- భారీ వర్షాలకు దెబ్బతిన్న రహదారులు
- పెద్దపెద్ద గుంతలతో నరకం చూస్తున్న వాహనదారులు
- రోడ్ల మరమ్మత్తుల కోసం రూ.42.55 కోట్లు జిల్లాకు కేటాయింపు..
- అయితే.. మరోసారి ప్రతిపాదనలు కోరిన ప్రభుత్వం
- మొంథా తుఫాన్ వరకు దెబ్బతిన్న రహదారుల వివరాలు పంపుతున్న అధికారులు

కడప బ్యూరో - మేజర్‌న్యూస్

ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలతో రహదారులు దారుణంగా దెబ్బతిన్నాయి. జాతీయ, రాష్ట్ర రహదారులతో పాటు జిల్లా రహదారులన్ని పెద్ద పెద్ద గుంతలతో దర్శనమిస్తున్నాయి. వాటిలో ప్రయాణించాలంటే నరకం చూడాల్సిందే. వీటికి అప్పుడప్పుడు తాత్కాలిక మరమ్మతులు చేస్తున్నా ఎటువంటి ఫలితం లేకుండా పోయింది. రాష్ట్ర ప్రభుత్వం దెబ్బతిన్న రహదారులతో పాటు గతంలో ప్రతిపాదించిన రోడ్ల నిర్మాణంపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. వందల కోట్లు రహదారుల నిర్మాణానికి ఖర్చు చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు చెబుతున్నా వాస్తవ పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. గతంలో చేపట్టిన రోడ్ల మరమ్మత్తు పనులు ఇంకా అసంపూర్తిగానే ఉన్నాయి. తాజాగా రోడ్ల గుంతలు పూడ్చేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు ప్రభుత్వం జీవో నెంబర్ 531 జారీ చేసింది. జిల్లాలో రూ.42.55 కోట్లతో రహదారుల గుంతలు పూడ్చనున్నట్లు తెలుస్తోంది. 2లో

## భాషా.. సాహిత్య పరిరక్షణ.. అందరి బాధ్యత!

సి.పి.బ్రౌన్ బాషా పరిశోధనా కేంద్రాన్ని సందర్శించిన మాజీ ఉపరాష్ట్రపతి, పద్మవిభూషణ్ పురస్కార గ్రహీత ఎం. వెంకయ్యనాయుడు



**కడప ప్రతినిధి-మేజర్‌న్యూస్:** భాషా.. సాహిత్య సంపదను భావితరాలకు వారసత్వ సంపదగా అందించాల్సిన బాధ్యత.. అందరిపై ఉందని భారత మాజీ ఉపరాష్ట్రపతి, పద్మవిభూషణ్ పురస్కార గ్రహీత ఎం. వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. రెండు రోజుల జిల్లా పర్యటనలో భాగంగా ఆదివారం ఉదయం కడప సి.పి.బ్రౌన్ సాహిత్య పరిశోధన గ్రంథాలయాన్ని భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు సందర్శించారు. ఆయనతో పాటు రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు డా. జస్టిస్ వెంకట జ్యోతీర్మయి ప్రతాప, కడప జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, వైవియూ విసి.ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్, కేంద్ర సాహిత్య ఆకాడమీ పురస్కార గ్రహీత ఆచార్య రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి, ..మిగతా 2పేజీలో

## శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి శిలామూర్తికి శ్రీ వెంకటాద్రి స్వామి క్షీరాభిషేకం



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్:** శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి 417వ జయంతి ఉత్సవాల్లో భాగంగా పార్కులో ప్రతిష్టించిన శ్రీ వీరబ్రహ్మేంద్ర శిలామూర్తికి క్షీరాభిషేకం చేసిన పూర్వపు మఠాధిపతి జేష్ట కుమారుడు వెంకటాద్రిస్వామి, రెండురోజులుగా మఠం ప్రాంగణంలో పూజ లు నిర్వహించిన 108 కలశములను మహిళలు, తమ తలమీద ఉంచుకొని అత్యంత వైభవంగా మఠం పురవీధుల గుండా అశేష జనవాహిని మధ్య ..మిగతా 2పేజీలో



## ఎస్టి హాస్టల్ విద్యార్థినులు అంటే అంత చిన్న చూపా?

వార్డెన్ పై ఆగ్రహించిన ఎమ్మెల్సీ

వార్త 4వ పేజీలో

## ఘనంగా కార్తీక మాస భద్రావతి భావనారాయణ స్వాముల కళ్యాణం

6లో



## అరకొరగా.. రాయితీ "దాణ"

మళ్లీ విడత కేటాయింపులు

పాడి రైతును ఆదుకోవాలి



**రాజుపాళెం,మేజర్ న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమపై రైతు కుటుంబాలు జీవనం సాగిస్తున్నారు పశుపోషణకు అయ్యే ఖర్చులు భారం అవుతున్నాయి వరిగడ్డి తౌడు దాణ ధరలు పెరిగిపోయాయి.పశువుల సంఖ్య ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ద్వారా అందిస్తున్న రాయితీ దాణ కేటాయింపులు ఎక్కువ జరపాలని పాడి రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు ప్రభుత్వం అందించే దాణ50 కేజీల బస్తా పూర్తి ధర 1110 కాగా50 శాతం రాయితీతో రైతులకు రూ 555 అందజేస్తున్నారు గత రెండు

## తుఫాన్ జాబితాలో కడప జిల్లాను చేర్చాలి

రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ప్రభాకర్ రెడ్డి డిమాండ్

వార్త 4వ పేజీలో



# ఆ రోడ్లకు మోక్షమేది?

(మొదటి పేజీ తరువాయి)

జిల్లాలో ఇటీవల కురిసిన వర్షాలకు రాష్ట్ర రహదారులు దారుణంగా దెబ్బతిన్నాయి. పెద్దపెద్ద గుంతలతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వాహనదారులు నరకయాతన పడుతున్నారు. ఇటీవల ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు, రోడ్ల వివరాలను పరిశీలిస్తే..

దారుణంగా దెబ్బతిన్న ఖాజీపేట-కమలాపురం రహదారిలో 11వ కి.మీ నుంచి 16.5 కి.మీ వరకు మొత్తం 5.5 కి.మీకు గాను రూ.3 కోట్లు మంజూరు చేశారు. అదేవిధంగా కడప- పోరుమామిళ్ల రహదారిలో 17వ కి.మీ. నుంచి 29.6 కి.మీ వరకు 12.6 కి.మీ మేర రహదారి రిపేరు చేయనున్నారు. ఇందుకోసం రూ.5 కోట్లు. కేటాయించారు. చిలమకూరు-వీరపునాయునిపల్లె రహదారి 17 కి.మీ నుంచి 19.6 కి.మీ వరకు 21కి.మీ నుంచి 25 కి.మీ వరకు రూ.2.20 కోట్లు కేటాయించారు. ఎంపీ రోడ్డు- టేకూరుపేట వయా తోకలపల్లె రోడ్డు 8 కి.మీ కోసం రూ.3.40 కోట్లు మంజూరు చేశారు.

ప్రొద్దుటూరు-ఆర్కటవేముల రోడ్డు 0కిమీ నుంచి 0.7 కి.మీ వరకు పీసీ రోడ్డు, ముంబై - నెల్లూరు - బళ్లారి- బాంబే రహదారి వయా రాదానగర్ 0.కిమీ నుంచి 7 కిమీ వరకు విస్తరణకు రూ. 3.75 కోట్లు కేటాయించారు. రామాపురం- వైవీ రోడ్డు వయా బలపనూరు సంతకొవ్వూరు, ఊటుకూరు. మొత్తం 9.20 కి.మీ. గాను రూ.3.60 కోట్లు ఖర్చు చేయనున్నారు. ఉమ్మడి జిల్లాకు సంబంధించి కొన్ని..

పళ్లూరు - ఒంటెద్దుపల్లి, ఎన్.కొట్టాలపల్లె -వెల్లాల రోడ్డు, పెద్దముడియం- జనగానపల్లె రోడ్డు మొత్తం 12 కి.మీ విస్తరణ కోసం రూ.4.40 కోట్లు కేటాయించారు. అదేవిధంగా గూడెంచెరువు దొప్పెర్ల, ఉప్పలపాడు మేడిదిన్నె రోడ్డు, మాధవరం బెస్తవేముల రోడ్డులో మొత్తం 14 కి.మీ ఇంప్రూవ్మెంటు కోసం రూ.490 కోట్లు మంజూరు చేసినట్లు తెలుస్తోంది. రామదాసుపురం-రాజువారిపేట రోడ్డు, అయ్యవారుపల్లె కొల్లూరు మాచనపల్లె కామనూరు, గుంతచీపాడు అన్నవరం వయా చందలూరు రోడ్డు, వయా నాగులపల్లె 11.90 కి.మీకు రూ.4.80 కోట్లు కేటాయించారు. మైపాడు- నెల్లూరు- బళ్లారి బాంబే రోడ్డులో విస్తరణ పనుల కోసం రూ.2.50 కోట్లు కేటాయించారు. ఇలా ఉమ్మడి జిల్లాకు సంబంధించి రోడ్ల మరమ్మత్తులకు రూ.42.55 కోట్లు మంజూరు చేశారు. అయితే ఇటీవల మొంథా దాటికి దెబ్బతిన్న రోడ్లను కూడా ఇందులో చేర్చాల్సి ఉంది. ఈ పనులు చేపట్టేందుకు ప్రభుత్వం తాజాగా అనుమతి ఇచ్చి ప్రతిపాదనలు కోరినట్లు తెలుస్తోంది. ఆ తరువాతే పూర్తిస్థాయిలో స్టేట్ హైవేలు, జిల్లా రహదారుల మరమ్మత్తులు చేపట్టే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

# శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి శిలా మూర్తికి శ్రీ వెంకటాద్రి స్వామి క్షీరాభిషేకం

(మొదటి పేజీ తరువాయి)



ఊరేగింపుగా పార్కు నందు ప్రతిష్టించిన శ్రీ స్వామివారి శిలామూర్తికి పూర్వపు మఠాధిపతి కుమారులు శ్రీ వెంకటాద్రి స్వాముల వారు, వీరభద్రయ్య స్వామి, వీరంభట్లయ్య స్వామి, దత్తాత్రేయ స్వామి 108 కలశంలో తీసుకువచ్చిన పంచామృతాలతో పాలు పెరుగు నెయ్యి గంధం విపుదిలతో స్వామి విగ్రహం వద్ద అభిషేకం చేసి,పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు దేవదాయ శాఖ రాష్ట్ర కమిషనర్ రామచంద్ర మోహన్ ఆధ్వర్యంలో మఠం మేనేజర్ ఈశ్వర చారి నిర్వహించారు. అలాగే రాత్రి శ్రీ గోవిందమాంబా సమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి కళ్యాణం మహోత్సవం అంగరంగ వైభవంగా పూర్వపు మఠాధిపతి కుమారులు, కోడళ్ళు నిర్వహించారు. ఈ కళ్యాణమును తిలకించేందుకు భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.



# భాషా.. సాహిత్య పరిరక్షణ.. అందరి బాధ్యత!

(మొదటి పేజీ తరువాయి)






శతావదానులు డా. మెడసాని మోహన్, రేవూరి అనంత పద్మనాభ గారు, 20 లక్షల పుస్తకాలను సేకరించిన అంకె గౌడ, ఆకాశవాణి పూర్వపు సంచాలకులు, గుమ్మడి గోపాలకృష్ణ గారు, ఎస్బిఐ డిప్యూటీ జనరల్ మేనేజర్ హేమ, జానుమద్ది సాహితీపీఠం నిర్వాహకులు తదితరులు ఉన్నారు.

ఈ సందర్భంగా వారు సిపి బ్రౌన్ భాషాపరిశోధన కేంద్ర గ్రంథాలయ భవనంలోని జనుమద్ది సాహితీ పీఠం, గ్రంథాలయంలోని అన్ని విభాగాలను సందర్శించి గ్రంథ పరిమళాన్ని ఆస్వాదించారు. ముందుగా యోగి వేమన విశ్వవిద్యాలయం అనుబంధంగా ఉన్న.. సి.పి.బ్రౌన్ బాషా పరిశోధనా కేంద్రంలో.. జానుమద్ది సాహితీపీఠం వారి సౌజన్యంతో ప్రతిష్టించిన తెలుగు సూర్యుడు, తెలుగు భాషా సముపార్జకుడు చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ గారి విగ్రహాన్ని పరిశీలించిన అనంతరం.. సి.పి. బ్రౌన్ పరిశోధన కేంద్రంలో ఏర్పాటు చేసిన ఛాయాత్రాలను ఒక్కొక్కటిగా తిలకించారు. అంతేకాకుండా.. గ్రంథాలయంలో నిక్షిప్తం చేసిన అమూల్యమైన, వెలకట్టలేని పురాతన తాళపత్ర గ్రంథ నిధిని, పరిశోధనా గ్రంథాలను, పలు రకాల గ్రంథాలను ఆయన పరిశీలించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలుగు బాషా సాహితీ సౌరభంలో మణి దీపంలా వెలుగొందుతున్న సి.పి.బ్రౌన్ బాషా పరిశోధనా కేంద్రాన్ని సందర్శించడం తనకు చాలా సంతృప్తినిచ్చిందన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం అనుబంధంగా ఉన్న.. సి.పి.బ్రౌన్ బాషా పరిశోధనా కేంద్రం విస్తరణాభివృద్ధికి, యూనివర్సిటీ భాషా పరిశోధక యంత్రాంగం చేస్తున్న సేవలు అభినందనీయం అన్నారు. అనంతరం.. ఆదరణ, ఔన్నత్యాన్ని కోల్పోయే స్థితిలో ఉన్న తెలుగు భాష సాహిత్యాన్ని పునర్లిఖించిన ఆంగ్లేయ సాహితీ శిఖరం..చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ అని ఆయన సేవలు తెలుగు భాషా సాహితీవేత్తలకు ఆదర్శనీయం అన్నారు. గ్రంథాలయంలోని అరుదైన పుస్తకాలను చూడడం ఎంతో సంతోషాన్ని పంచింది. 50 వేలకు పైగా పుస్తకాలతో పాటు, 200 తాళపత్ర గ్రంథాలను సేకరించి, శుద్ధి చేసి, స్కాన్ చేసి భద్రపరచిన నిర్వహణా బృందం చొరవను అభినందిస్తున్నాను. ఇంత చక్కని కేంద్రాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని.. యువతరం, తెలుగు భాష ప్రేమికులు ఒకసారి ఈ గ్రంథాలయాన్ని సందర్శించాలని వెంకయ్యనాయుడు సూచించారు.

**14వ సాహిత్య, గ్రంథాసల్య సేవా పురస్కారాల ప్రధానం..**

అనంతరం భారత మాజీ ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు.. డా.జనుమద్ది హనుమచ్ఛాస్త్రి "బ్రౌన్ శాస్త్రి" గారి శత జయంత్యుత్సవం (1925-2025) సందర్భంగా 14వ సాహిత్య మరియు గ్రంథాసల్య సేవా పురస్కారాలను ప్రధానం చేశార. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా హాజరైన రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు డా. జస్టిస్ వెంకట జ్యోతీర్మయి ప్రతాప, సభ అధ్యక్షులుగా హాజరైన కేంద్ర సాహిత్య ఆకాడమీ పురస్కార గ్రహీత ఆచార్య రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి, గౌరవ అతుధులుగా వైఎస్ఆర్ కడప జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి హాజరయ్యారు.

తెలుగు జాతికి విశిష్ట సేవలను అందిస్తున్న సిపి బ్రౌన్ భాష పరిశోధన కేంద్ర గ్రంథాలయ అభివృద్ధిని కొరుతూ.. తన కుమార్తె నిర్వహిస్తున్న స్వర్ణ భారతీ ట్రస్ట్ నుండి.. రూ.5 లక్షల విరాళంను వెంకయ్యనాయుడు ప్రకటించారు. కార్యక్రమానికి హాజరైన జమ్మలమడుగు ఎమ్మెల్యే చదిపిరాళ్ళ ఆదినారాయణ రెడ్డి, రిజిస్ట్రార్ పద్మ, వైఎస్ఆర్ కడప జిల్లా బిజెపి జిల్లా అధ్యక్షులు వెంకట సుబ్బారెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు ఒంటేరు శ్రీనివాసరెడ్డి, జానుమద్ది కుటుంబ సభ్యులు, కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, కేఎంసీ కమిషనర్ మనోజ్ రెడ్డి, బ్రౌన్ గ్రంథాలయ సలహామండలి సభ్యులు జానమద్ది విజయభాస్కర్, బ్రౌన్ గ్రంథాలయ సంచాలకులు డా. జి.పార్వతి, లైబ్రరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బ్రౌన్ శాస్త్రిగా సుపరిచితులైన పెద్దలు జానమద్ది హనుమచ్ఛాస్త్రి శతజయంతి సందర్భంగా పురస్కారాలు అందుకున్న ప్రముఖ రంగస్థల నటులు గుమ్మడి గోపాల కృష్ణ గారికి, అవధాన ప్రముఖులు మేడసాని మోహన్ గారికి, లక్షలాది గ్రంథాల సంరక్షకులు మరె అంకే గౌడ గారికి, ప్రముఖ సాహితీవేత్త రేవూరు అనంతపద్మనాభ రావు గారికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. అమ్మ భాషకు వారు చేస్తున్న సేవలు అభినందనీయమైనవి. వారి స్ఫూర్తితో మరింత మంది ఆయా రంగాల్లో కృషి చేయాలని ఆకాంక్షిస్తున్నాను.

**- భారత పూర్వపు ఉపరాష్ట్రపతి, ఎం. వెంకయ్యనాయుడు**

# అరకొరగా రాయితీ "దాణ"

(మొదటి పేజీ తరువాయి)

విడతల్లో రాయితీపైఅందించే దాణ అరకొరగానే అందించారు రాజుపాళెం మండలంలో పశు సంవర్ధక శాఖ గణాంకాల మేరకు సుమారుగా 10 వేలకు పైబడి పశువులు 1500 మేర ఆవులు ఎద్దులు ఉన్నాయి పాలిచ్చే పాడి పశువులకు సమీకృత దాణ అందించాలంటే అధిక భారం అవుతోంది ప్రస్తుతం మండలానికి మూడో విడత రాయితీ దాణ12 మెట్రిక్ టన్నులు 240 బస్తాలు కేటాయించారు. పశువులకు వైద్యసేవలు అందించేందుకు పర్లపాడు. కొర్రపాడు, గాదెగూడూరు గ్రామాల్లో పశు వైద్య కేంద్రాలు ఉన్నాయి. 8సబ్ సెంటర్లు పనిచేస్తున్నాయి. రైతులు రాయితీ దాణ కోసం సంబంధిత సచివాల యంలో పేరు నమోదు చేసుకొని అందుకు సంబంధించిన పైకమును చెల్లించా ల్సి ఉంటుంది రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అందించే రాయితీ పశువుల దాణ రైతులకు ప్రయోజనకరంగా ఉన్న అందుకు తగినట్లుగా కేటాయింపులు జరపడంలేదు.

## ఆక్వాకల్చర్ యూనిట్లను సందర్శించిన వై.వి.యు జంతు శాస్త్ర శాఖ విద్యార్థులు




**వై.వి.యు., పెండ్లిమర్రి. మేజర్న్యూస్ :** జాతీయ విద్యా విధానం (ఎన్ఇపి) - 2020 లో భాగంగా యోగివేమన విశ్వవిద్యాలయం జంతు శాస్త్ర శాఖ మూడో సెమిస్టర్ విద్యార్థులు నెల్లూరు హేచరీ ప్రైవేట్ లిమిటెడ్ ఆక్వాకల్చర్ చెరువులు, బీచ్ సందర్శనకు చేశారు. నైపుణ్య ప్రయోగాదారిత విద్యలో భాగంగా సి.పి.ఎఫ్ ప్రైవేట్ లిమిటెడ్ హేచరీ యూనిట్ ను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆక్వాకల్చర్ ఈనోట్ల ఏర్పాటు దగ్గర నుంచి అక్కడ పెరుగుతున్న జీవచరాలు గురించి జంతు శాస్త్ర శాఖ సహ ఆచార్యులు డాక్టర్ అను ప్రసన్న విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులతో పాటు ఆ శాఖ అధ్యాపకులు పాల్గొన్నారు.

# జోగి రమేష్ అరెస్టు అక్రమం

**వైసీపీ పంచాయతీ రాజ్ ప్రధాన కార్యదర్శి చీర్ల సురేష్ యాదవ్**



**చెన్నూరు, మేజర్న్యూస్:** మాజీ మంత్రి జోగి రమేష్పై చేసిన అరెస్ట్ పూర్తిగా అక్రమమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పంచాయతీ రాజ్ ప్రధాన కార్యదర్శి,చెన్నూరు ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ అన్నారు. ఇది కేవలం కక్షసాధింపు చర్య మాత్రమేనని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన తెలిపారు.కల్తీ మద్యం కేసులో జోగి రమేష్ను దురుద్దేశపూర్వకంగా ఇరికించారని, కస్టడీలో ఉన్న ఏ-1 నిందితుడు జనార్ధన్రావు ద్వారా పేరు చెప్పించారని ఆరోపించారు.విజయవాడ కనకదుర్గమ్మ ఆలయంలో ప్రమాణం చేసిన జోగి రమేష్ సవాల్పై ఇప్పటికీ టీడీపీ నేతలు స్పందించకపోవడం ఈ కేసు రాజకీయ ప్రతీకారమేనని ప్రజలు గ్రహిస్తున్నారన్నారు. ప్రభుత్వ లక్ష్యం జోగి రమేష్ కుటుంబాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ఇబ్బంది పెట్టడమేనని, తప్పుడు విచారణలు చేసి లేని లిక్కర్ స్కాంలను సృష్టిస్తున్నారని సురేష్ యాదవ్ విమర్శించారు.కల్తీ మద్యం తయారీలో టీడీపీ నాయకులు పట్టుబడినా వారిపై చర్యలు తీసుకోకుండా, జోగి రమేష్ను అరెస్ట్ చేయడం అన్యాయమని పేర్కొన్నారు.జోగి రమేష్ సీబీఐ దర్యాప్తు కోరుతూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసినా, విచారణకు రాకముందే అరెస్ట్ చేయడం ప్రభుత్వ దురుద్దేశాన్ని బట్టబయలు చేస్తోందని అన్నారు.కాశిబుగ్గ ఆలయ తొక్కిసలాటలో ప్రాణనష్టం, మొంథా తుఫాన్ సహాయ కార్యక్రమాల్లో ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చేందుకు డైవర్షన్ సృష్టించేందుకే ఈ అరెస్ట్ చేశారని సురేష్ యాదవ్ ఆరోపించారు.ప్రజలతో కలిసి ఈ ప్రభుత్వ దమనకాండను ప్రజాక్షేత్రంలో ఎండగడతామని ఆయన స్పష్టం చేశారు.

## 6న వెల్లాల దేవస్థానం భూముల కౌలుకు వేలం

**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** వెల్లాల శ్రీ చెన్నకేశవ సంజీవరాయ స్వామి దేవస్థానానికి సంబంధించిన భూమిని ఈనెల 6న గురువారం కౌలుకు వేలం వేస్తున్నట్లు ఆలయ ఈవో కె.వి. రమణ తెలిపారు వెల్లాల గ్రామ పొలంలోని 11.29 ఎకరాల భూమిని మూడేళ్లపాటు కౌలుకు ఇస్తామన్నారు. పాటదారుడు రూ.5,000 వేలు ధరావత్తు చెల్లించి వేలంలో పాల్గొనాలన్నారు. అదే రోజు స్వామివారికి సమర్పించిన పెసరబేడలతో కూడిన బియ్యం (పులగం బియ్యం) 1400 కేజీలకు వేలం నిర్వహిస్తామన్నారు. వేలంపాటలో పాల్గొనే పటాదారుడు రూ1,000 ధరావత్తు చెల్లించాలన్నారు. హెచ్చుపాటదారునికి ఈ బియ్యాన్ని అందజేస్తామన్నారు.ఈ వేలం పాటలతో పాటు శ్రీ చెన్నకేశవ సంజీవరాయ శ్రీ భీమలింగేశ్వర స్వామి దేవస్థానాలకు సంబంధించిన హుండీ లెక్కింపు నిర్వహిస్తామన్నారు.

## ఫ్రీ బస్ కారణంగానే కాశీబుగ్గ ఆలయంలో ప్రమాదం

### ముఖ్యమంత్రి నిర్లక్ష్యంగా మాట్లాడటం భావ్యం కాదు

### మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ఫ్రీ బస్ కారణంగానే కాశీబుగ్గ ఆలయంలో ప్రమాదం చోటు చేసుకుందని మాజీ ఎమ్మెల్యే వైయస్సార్ సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆరోపించారు. ఆదివారం స్థానిక ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ముందుగా కాశీబుగ్గ ఆలయంలో జరిగిన దురదృష్టకర ఘటనపై గాఢ సంతాపం వ్యక్తం చేశారు. తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయిన 9 మంది మహిళలకు దేవుడు శాంతి చేకూర్చాలని కోరుకుంటున్నానని తెలిపారు. అనంతరం మాట్లాడుతూ ఫ్రీ బస్ సౌకర్యం వల్లనే కార్తీకమాసం రోజు మహిళల అధికంగా ఆలయానికి వచ్చారని, ఫ్రీ బస్ వల్లనే వారు మరణించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాశీబుగ్గ ఆలయంలో జరిగిన ప్రమాదానికి ప్రభుత్వం నిర్లక్ష్యమే ప్రధాన కారణమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ ఘటనపై నిర్లక్ష్యంగా మాట్లాడడం భావ్యమా అని ప్రశ్నించారు. చంద్రబాబు కుటుంబంలో ఇలాంటి ఘటన జరిగి ఉంటే ఆయన ఇలా మాట్లాడేవారు కాదని, ఈ మరణాలకు ప్రభుత్వం నిర్లక్ష్యమే ప్రధాన కారణమని వివరించారు. మృతదేహాలను తీసుకెళ్లే పరిస్థితిలో కూడా హొమ్ మినిష్టర్ ప్రభుత్వానికి సంబంధం లేదనడం ఏమిటని ప్రశ్నించారు. ఈ దేవాలయం ప్రైవేటు వ్యక్తులదని సంబంధం లేదంటారా అని ప్రశ్నించారు. పోలీస్, మెడికల్, రెవెన్యూ, దేవాదాయ శాఖ వారికి భక్తులను సంరక్షించాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే తప్పని సరిగా మనుషులు చనిపోతారని ప్రజలు గుర్తుంచుకుంటారన్నారు. వెంటనే హొమ్ మినిష్టర్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మరణించిన కుటుంబాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్షమాపణ చెప్పాలని స్పష్టం చేశారు.

## అనారోగ్య సృష్టికర్త చంద్రబాబు

### వైసీపీ నేతల విమర్శలు



పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్: పెండ్లిమర్రి మండలం గంగన పల్లె, తిప్పిరెడ్డిపల్లె గ్రామాలలో ఆదివారం రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ పై వైసీపీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి,, కమలాపురం ఇన్‌చార్జ్ నరేన్ రామానుజన్ రెడ్డి, తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదల ఆరోగ్య హక్కులను హరించిన చంద్రబాబు "అనారోగ్య సృష్టికర్త"గా మారారని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పాలనలో 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు స్థాపించి పేద విద్యార్థులకు వైద్య విద్య అందుబాటులోకి తెచ్చారనివారుగుర్తుచేశారు.కానీప్రస్తుత ప్రభుత్వం వాటిని ప్రైవేటీకరణ చేస్తూ ప్రజల ఆరోగ్యాన్ని, వైద్య విద్యను దూరం చేసిందని ఆరోపించారు.రాష్ట్రగవర్నర్‌కు వినతి పత్రాలు సమర్పించే "కోటి సంతకాల కార్యక్రమం"ను విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రమణారెడ్డి , పొలతల మాజీ చైర్మన్ నాగ మల్లారెడ్డి అంబటి రాజగోపాల్ రెడ్డి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బాలయ్య యాదవ్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చంద్రహాస్ రెడ్డి రఘునాథరెడ్డి నాగమల్లారెడ్డి వీరారెడ్డి అమర్నాథరెడ్డి శివ యాదవ్ మాజీ జెడ్పిటిసి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు..

## ప్రొద్దుటూరు దస్తావేజు లేఖరుల సంఘం అధ్యక్షుడిగా జమాలుద్దీన్



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ప్రొద్దుటూరు రిజిస్టర్ ఆఫీస్ పరిధిలోని దస్తావేజు లేఖరుల ఎన్నికలు ఆదివారం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహం నందు నిర్వహించగా అధ్యక్షులుగా జేడీ కంప్యూటర్స్ జమాలుద్దీన్ గెలుపొందారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షులుగా జేడీ కంప్యూటర్స్ జమాలుద్దీన్, నాగేంద్ర ప్రసాద్, చెన్నా కృష్ణ మూర్తి, పోటీచేయగా జమాలుద్దీన్ 43 ఓట్లురాగా ఆయన 15 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. నాగేంద్రప్రసాద్ కు 28 ఓట్లు రాగా,కృష్ణమూర్తి కి 4 ఓట్లు వచ్చాయి. ఉపాధ్యక్షులుగా మునిశేఖర్, మోహన్, మల్లికార్జున పోటీ చేయగా, మునిశేఖర్ కు 29 ఓట్లు రాగా 6 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. కాగా మోహన్ కు 23 ఓట్లు, మల్లిఖార్జున కు 9 ఓట్లు వచ్చాయి. దస్తావేజు లేఖరుల అధ్యక్షునిగా ఎన్నికైన జమాలుద్దీన్, ఉపాధ్యక్షులుగా ఎన్నికైన మునిశేఖర్‌లకు దస్తావేజు లేఖరులు అందరూ శుభాకాంక్షలు తెలిపారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ

### రచ్చబండ కార్యక్రమంలో బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధ



**బద్వేల్ రూరల్, మేజర్‌న్యూస్ :** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకిస్తూ ఆదివారం రచ్చబండ, వైఎస్ఆర్సీపి కోటి సంతకాల ప్రజా ఉద్యమం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ సుధా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు బద్వేల్ మండలం, కోన సముద్రం పంచాయతీ, జోగిగారిపల్లె గ్రామం నందు నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ సుధా మాట్లాడుతూ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణకు శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు, ఈ యొక్క కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ గురించి ప్రజలలో చైతన్యం తెచ్చే విధంగా తీసుకువెళ్లాలన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలోని అన్ని మండలాలు పంచాయితీలో సంతకాల సేకరణ కార్యక్రమం నాయకులు కార్యకర్తలు చక్కగా నిర్వహిస్తున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని వైఎస్ఆర్సీపి కోటి సంతకాల ప్రజా ఉద్యమానికి మద్దతుగా సంతకాలు చేశారని అన్నారు.ఈ కార్యక్రమం ద్వారా మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణ వలన కలిగే నష్టాన్ని ప్రజలకు వివరించారు. ప్రజా వైద్య సదుపాయాల రక్షణ కోసం ప్రతి సంతకం ప్రజా హక్కుల కోసం ఒక బలమైన స్వరం.ఈ కార్యక్రమంలో బద్వేల్ మండలం మండల మండల ప్రెసిడెంట్ మల్లేశ్వర్ రెడ్డి, జడ్పిటిసి పోల్ రెడ్డి, ఎంపీపీ రామ సుబ్బారెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, సర్పంచ్ జయ సుబ్బారెడ్డి, కుప్పల రమణ, ఎగ్జిక్యూటివ్ మెంబర్ లక్ష్మిరెడ్డి, కృష్ణారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## కడప శిల్పారామంలో సాంస్కృతిక వేడుకలు




**కడప రిమ్స్, మేజర్‌న్యూస్ :** కడప: నగరంలోని శిల్పారామం సాంస్కృతి కళావేదికపై ఆదివారం సాయంత్రం 6:30 గంటలకు అద్భుతమైన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. మిస్స మూవీ పద్మాకర్ వారి సహకారంతో కడప నగరానికి చెందిన కిషోర్ డాన్స్ అకాడమీ విద్యార్థి, విద్యార్థినులు పల్లె జానపద నృత్యాలు, శాస్త్రీయ నృత్యాలు, సినీ నృత్యాలతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు.వేదికపై ప్రదర్శించిన "వరాలు నా వరాలు", "వస్తావా జానకి", "మీసాల పిల్ల" పాటలకు ప్రేక్షకుల నుంచి ఘనమైన చప్పట్లు, శభాష్‌లతో స్పందన లభించింది.ఈ కార్యక్రమాలు శిల్పారామం పరిపాలనాధికారి శ్రీ యస్. కృష్ణ ప్రసాద్ పర్యవేక్షణలో విజయవంతంగా నిర్వహించబడ్డాయి.

## వెంకయ్యను కలిసిన దేవర శ్రీకృష్ణ



**కడప రూరల్, మేజర్‌న్యూస్:** నగరంలోని రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో విడిది చేసిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడును ఆదివారం ఉమ్మడి కడప జిల్లా లోక్సత్తా పార్టీ అధ్యక్షులు దేవర శ్రీకృష్ణ కలిసి జన బలం పుస్తకాన్ని అందించారు. అనంతరం శాలువా కప్పి సత్కరించారు.

## ఎగువపల్లిలో వైసిపి నాయకులు ప్రతి ఇంటికి తిరిగి కోటి సంతకాల సేకరణ



**లింగాల,మేజర్‌న్యూస్:** స్థానిక లింగాల గ్రామంలోని ఎగువపల్లి గ్రామంలో ఆదివారం కోటి సంతకాల సేకరణ నిర్వహించారు. లింగాల మండల కన్వీనర్ బాబుల్ రెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరియు కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి సహకారంతో ఆంధ్రప్రదేశ్‌లో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ ఉద్యమంలో భాగంగా ఎగువపల్లి గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి కోటి సంతకాల సేకరణ నిర్వహించామని ఆయన అన్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా నిర్మిస్తున్న ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేయడాన్ని వైఎస్ఆర్సిపి వ్యతిరేకిస్తూ 'కోటి సంతకాల సేకరణ' ఉద్యమాన్ని నిర్వహించామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో లింగాల మండల నాయకులు సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, నాగేందర్ రెడ్డి, నాగచంద్రారెడ్డి, గంగాధర్ రెడ్డి, రవిచంద్రారెడ్డి, సోషల్ మీడియా వివేక్, సుదర్శన్ రెడ్డి, కార్యకర్తలు ఎగువపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

**LOSS OF PASSPORT**

MUDDULA MARY, W/o Muddula Krishnaiah, D.No. 3/19-3, Buddayapalli, Chinnachowk, Kadapa 516002, YSR Dist. A.P. Passport EC No. X1036783 Date Of Issue: 08/04/2024. Issued at Kuwait.

**బహిరంగ ప్రకటన**

శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి మరియు శ్రీ వైద్యనాథ స్వామి దేవస్థానం పుష్పగిరి, వల్లూరు మండలం వైయస్సార్ కడప జిల్లా, దేవస్థానమునకు వచ్చు వాహనముల పార్కింగ్ రుసుములు వసూలు చేసుకొనుట కు **07-11-2025** న శుక్రవారం ఉదయం **11:00** గంటలకు సదరు దేవస్థానము నందు బహిరంగ వేళము నిర్వహించ బడును, ఆసక్తి గల వారు బహిరంగ వేళములో పాల్గొనవచ్చును. వివరములు తెలుసుకోవడానికి కార్యాలయము నందు సంప్రదించవచ్చును.

**డి. వెంకటసుబ్బారెడ్డి**
ఫౌండర్ ఫ్యామిలీ మెంబరు

**కే. శ్రీనివాసులు**
కార్యనిర్వాహక అధికారి
9989793906

# సిపిఐ ఎం ఎల్ లిబరేషన్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

## డిసెంబర్ 6.7 న కడపలో జరిగే రాష్ట్ర మహాసభలకు తరలి రండి ..

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** భారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ ఎం ఎల్ లిబరేషన్ రాష్ట్ర మహాసభలు కడప నగరం లో డిసెంబర్ 6.7 న జరుగుగుతున్నాయని. ఈ మ హాసభలకు ప్రజలు తరలి రావాలని సిపిఐ ఎం ఎల్ బద్వేలు ఏరియా కమిటి సభ్యులు క్రేటి, బాబు ఆధ్వర్యంలో ఆదివారం పట్టణం లోని మార్థోమ నగర్ లో ఆ పార్టీ నాయకుల తో. కరపత్రాలు విడుదల చేసారు. ఈ సందర్బంగా కె, బాబు మాట్లాడుతూ. బద్వేలు పట్టణంలో. దాదాపు 20 ఏళ్లుగా మార్థోమ నగర్ లో నిరు పెదలు నివశి స్తున్నారని నాటి నుండి నేటి వరకు ఇక్కడ అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగలి అక్కడే ఉన్నట్టుగా సరైన రోడ్లు ఇంకా లేని పరిస్థితి ఉందని. బద్వేల్ మున్సిపాలిటి అభివృద్ధికి 130 కోట్లు మంజూరు చేస్తే నామ మాత్రంగా ఖర్చు పెట్టి. మిగతావి తమ కద్దరు చొక్కాల్లో దాచుకున్నారని ఈ మార్థోమ నగర్ లో దాదాపు ప్రజలందరూ సంవత్సరానికి లక్షల రూపాయలు పన్నులు చెల్లి స్తున్నామని మాకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో. నిర్లక్ష ధోరణి ఎందుకని వారు ప్రశ్నించారు సరైన డ్రైనేజి కాలువలు నిర్మించడంలోనూ , రోడ్లు వెయ్యడం లోను,. కంపచెట్లు తొలగించడం లోను, ఎందుకు ఇంత నిర్లక్ష్యం అని వారు అన్నారు సాయంత్రం 7 దాటితే మార్థోమ నగర్ దాదాపు 50% చీకటే అని. ఎందుకంటే ప్రజలు నివశి స్తున్న దగ్గర వీధిలైట్లు



లేవని కాళీ స్థలాలు వున్న చోట్ల వీధి లైట్లు ఉన్నాయనివారు అన్నారు అధి కారులు ఈ సమస్యలు పరిష్కరించి ప్రజలపై చిత్త శుద్ధిని నిరూపించు కోవా లని లేని పక్షంలో సిపిఐ ఎం ఎల్ లిబరేషన్ ఆధ్వర్యంలో పేద ప్రజల మౌలిక సదుపాయాలపై ఉద్యమిస్తామని మా ఈ నినాదాన్ని కడపలో జరుగు రాష్ట్ర మహాసభల వేదికగా తీసుకు పోతామణి వారు ప్రశ్నించారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం ఎల్ నాయకులు సామెలు,. బాలుడు , బాబు , ప్రసాద్, చిట్టీ, నవీన్, రాజు, చంటి, సురేష్, మనోజ్ పాల్గొన్నారు

# అధ్వాన్నమైన దారి

**కొండాపురం మేజర్‌న్యూస్ :** ముంపునకు గురి అయిన కొండాపురం నందు దాదాపుగా 500 కుటుంబాలు నివాసం ఉంటున్నారు. ఇక్కడే జిల్లా పరిషత్ హై స్కూల్, జూనియర్ కాలేజీ ప్రభుత్వ పశువుల ఆసుపత్రి ఇక్కడే ఉన్నాయి. పూర్తి పునరావాసం రాకపో వడంతో అక్కడే నివాసం ఉంటు న్నారు. కొత్తగా నిర్మితమైన కొండా పురం బైపాస్ నుండి ముంపు కొండాపురంనకు పోవా లంటే దారి చాలా అద్వాన్నంగా ఉంది ఇక్కడి నుంచి విద్యా



ర్థులు,వ్యాపారస్తులు ద్విచక్ర వాహన దారులు పాదా చారులు రాళ్లలోనే ప్రయాణం చేయవలసి ఉంది.దీంతో మహిళలు, పిల్లలు కింద పడడం ప్రమాదాలు జరగడం జరుగుతుంది కాబట్టి ఈ దారిని తయా రుచేసి అందరికీ సౌకర్యంగా ఉండేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# ఎస్టి హాస్టల్ విద్యార్థినులు అంటే అంత చిన్న చూపా?

**– వార్డెన్ పై ఆగ్రహించిన ఎమ్మెల్సీ – నిర్లక్ష్యం వహిస్తున్న వార్డెన్ – 120 మంది విద్యార్థులకు రెండు లీటర్ల పాలు, ఒక గ్లాస్ చక్కెర – మెనూ బోర్డు కే పరిమితం?? విద్యార్థినులకు లేదు ఆ భాగ్యం – మినరల్ వాటర్ నిల్..బోర్ వాటర్ ఫుల్ – ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి ముందు తమ కష్టాలను మొరపెట్టుకున్న హాస్టల్ విద్యార్థులు**

పులివెందుల మేజర్‌న్యూస్ : పులివెందుల ఏ పి టి డబ్ల్యు ఆర్ పాఠశాలలో ఎమ్ ఎల్ సి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ఆకస్మిక తనిఖీ – నిర్వహణ లోపాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.పులివెందుల పట్టణంలోని ఏ పి టి డబ్ల్యు ఆర్ ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ బాయ్స్ స్కూల్ ను శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల సంక్షేమం, ఆహార నాణ్యత, వసతి గృహాల పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించేందుకు ఈ తనిఖీ చేపట్టారు.తనిఖీ సందర్భంగా ఎమ్మెల్సీ వంటగది, భోజనశాల, తరగతి గదులు, వసతి గృహాలు మరియుబాత్రూములను పూర్తిగా పరిశీలించారు. విద్యార్థుల గదుల్లోకి బాత్రూం నీరు ప్రవహిస్తుండటం గమనించిన ఎమ్మెల్సీ ప్రిన్సిపల్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమస్యపై ఇంతకాలం ఎందుకుపట్టించుకోలేదని పాఠశాల ప్రిన్సిపాల్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాల్సిందిగా ఆదేశిస్తూ, సంబంధిత భవనం యజమానిని సంప్రదించిమరమ్మతులు వెంటనే చేపట్టాలని సూచించారు.విద్యార్థులతో మాట్లాడుతూ, వారు మేనూ ప్రకారం భోజనం అందించడం లేదని, కోడిగుడ్లు ఇవ్వడం లేదని, అలాగే వండిన ఆహారం రుచి, నాణ్యత సరిపోవడం లేదని ఫిర్యాదు చేశారు. దీనిపై ఎమ్మెల్సీ వార్డెన్‌ను పిలిపించి కఠినంగా హెచ్చరించారు.ఆహార సరఫరా రికార్డులను పరిశీలించగా, స్టాక్‌లో ఉన్న కోడిగుడ్లు మరియు ఇతర వస్తువులు వినియోగం పత్రాలలో చూపిన దానికంటే చాలా తక్కువగా ఉన్నట్టు గమనించారు. ఈ నేపథ్యంలో పాఠశాల నిర్వహణలో నిర్లక్ష్యం ఉన్నట్టు గుర్తించిన ఎమ్మెల్సీ సంబంధిత అధికారులను ప్రిన్సిపల్, వార్డెన్ మరియు బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని



ఆదేశించారు.అదేవిధంగా,భవనంపైప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ తీగలు విద్యార్థుల భద్రతకు ముప్పుగా ఉన్నాయని గుర్తించి, విద్యుత్ శాఖ మరియు స్కూల్ నిర్వాహకులు తక్షణ సురక్షా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి మాట్లాడుతూ “ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న గిరిజన విద్యార్థులకు సరైన ఆహారం, పరిశుభ్రమైన వసతి, భద్రతతో కూడిన వాతావరణం కల్పించడం సంబందిత అధికారుల బాధ్యత. విద్యార్థులపై నిర్లక్ష్యం చూపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. పిల్లల భవిష్యత్తు మీద ఎవరికీ ఆటలు ఆడే హక్కులేదు.”విద్యార్థులకు మెరుగైన వసతులు, నాణ్యమైన ఆహారం అందించే వరకు పర్యవేక్షణ కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మోపురి దేవస్థానం చైర్మన్ ఓబుల్ రెడ్డి రమణారెడ్డి, కడప పార్లమెంట్ కార్యదర్శి బొజ్జ మైసూరా రెడ్డి , జ్ఞానేశ్వర్ నాయుడు, ఓబుల్ రెడ్డి శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆప్ నేతకు ఘన నివాళి

## – జిల్లా కోఆర్డినేటర్ రహంతుల్లా




**వేంపల్లె మేజర్‌న్యూస్ :** ఆమ్ ఆద్మీ పార్టీ నేత పనిరాజ్ కు ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నివాళులర్పించారు. ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆ పార్టీ జిల్లా కోఆర్డినేటర్ రహంతుల్లా మాట్లాడుతూ ఆప్ ఏపి రాష్ట్ర అధికార ప్రతినిధిగా, తుమ్మలపల్లి షుగర్ ఫ్యాక్టరీ పునః ప్రారంభం, రాజధాని అమరావతి కోసం కృషి చేశారన్నారు. పార్టీ కేడర్ పటిష్టత, విస్తరణకు ఎనలని సేవలు అందించారన్నారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటు అని, వీరి సేవలను నిరంతరం గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు పీరుబాషా, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య కళాశాలల ప్రైవేటీ కరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం



**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** వైద్య కళాశాలలను ప్రైవేట్ పరం చేయడాన్ని వ్యతిరేకిస్తూ వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు చింతకొమ్మదిన్నె మండలం బూసిరెడ్డి పల్లె పంచాయతీలో గ్రామసభ నిర్వహించబడింది. ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొని తమ సంతకాలు చేశారు.ఈ కార్యక్రమంలో మండల జోనల్ పరిషీలకులు గూడా ప్రభాకర్ రెడ్డి, పరిశీలకులు ఈశ్వర్ రెడ్డి, విశ్వనాధ రెడ్డి, గత్తి రెడ్డి శ్రీనివాసులరెడ్డి, ఎంపీటీసీ వెంకటరెడ్డి, సర్పంచ్ డి. సుబ్బారెడ్డి, నాయకులు రమణారెడ్డి, మోహన్ రెడ్డి, ఓబుల్ రెడ్డి, సురేంద్రనాథ్ రెడ్డి, విశ్వనాథ్ (బాబు) తదితరులు పాల్గొన్నారు. అలాగే మండల నాయకులు గూడా సదానందరెడ్డి, నీలకంఠారెడ్డి, శ్రీరాం రెడ్డి, పంచాయతీ నాయకులు, హరిజనవాడ ముఖ్య నాయకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కడప జిల్లాను తుఫాన్ జాబితాలో చేర్చాలి-రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ప్రభాకర్ రెడ్డి డిమాండ్

**చింతకొమ్మదిన్నె మెజర్‌న్యూస్ :** మొంథా తుఫాన్ ప్రభావంతో కడప జిల్లాలో పలు పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఆదివారం చింతకొమ్మదిన్నె మండలం కొలుమూలపల్లెలో తుఫాన్ దాటికి నాశనం అయిన చామంతి పూల తోటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన తుఫాన్ జాబితాలో కడప జిల్లాను చేర్చకపోవడం అన్యాయమని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బద్వేల్ రెవిన్యూ డివిజన్ పరిధిలో ఎనిమిది మండలాలలో తుఫాన్ ప్రభావం కారణంగా పత్తి, వరి, మొక్కజొన్న, కంది, మినుము, శనగ, మిర్చి, అరటి, చామంతి పూలు వంటి పంటలు భారీగా నష్టపోయాయని తెలిపారు. కోతకు సిద్ధంగా ఉన్న పంటలు నేలకొరిగి రైతులు తీవ్రంగా నష్టపోయారని ప్రభాకర్ రెడ్డి వివరించారు. అధిక వర్షాలు, గాలుల ప్రభావంతో చామంతి పూల చెట్లు ఎండిపోవడంతో దిగుబడి సగానికి తగ్గే అవకాశం ఉందని చెప్పారు. కౌలు రైతులు కూడా తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. దెబ్బతిన్న పంటలకు తక్షణమే నష్టపరిహారం ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంట నష్టాలను అంచనా వేసేందుకు వ్యవసాయ, రెవిన్యూ, ఉద్యాన శాఖల సంయుక్త బృందాలను క్షేత్ర స్థాయిలో పంపించాలని సూచించారు. ఈ బృందాలలో రైతు సంఘాలు, కౌలు రైతు సంఘాల ప్రతినిధులను కూడా భాగస్వామ్యం చేయాలని కోరారు. గత ప్రభుత్వ కాలంలో అమల్లో ఉన్న ఉచిత పంటల బీమా రైతులకు ఎంతో మేలు చేసిందని గుర్తుచేశారు. ప్రస్తుత బీమా విధానం లోపభూయిష్టంగా ఉందని,



రైతులకు ప్రయోజనం లేకపోతుందని పేర్కొన్నారు. అందువల్ల అన్ని పంటలకు ఉచిత పంటల బీమాను తిరిగి అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే దెబ్బతిన్న ఆహార పంటలకు ఎకరాకు రూ.25,000, వాణిజ్య, ఉద్యాన పంటలకు ఎకరాకు రూ.50,000 నష్టపరిహారం ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రైతులు, కౌలు రైతులు అందరికీ పరిహారం అందేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు.నేడు (సోమవారం) ఉదయం జిల్లా ఉన్నతాధికారులను కలిసి వినతిపత్రం సమర్పించనున్నట్లు ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ పర్యటనలో ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి. దస్తగిరి రెడ్డి, మండల నాయకులు సిద్దయ్య, వెంకటసుబ్బారెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి, సుబ్బారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడీ శనగ విత్తనాలు పంపిణీ



**పులివెందుల మేజర్‌న్యూస్ :** రాగి మానిపల్లి,ఎర్రిపల్లి గ్రామాల్లో సబ్సిడీ శనగ విత్తనాలు పంపిణీ మండల వ్యవసాయ అధికారి వి చెన్నా రెడ్డి ఆదివారం మండల వ్యవసాయ అధికారి వి. చెన్నారెడ్డి రాగి మాని పల్లి రైతు సేవా కేంద్రంలో ఎంపీటీసీ విశ్వనాధ్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులకు సబ్సిడీ శనగ విత్తనాలు పంపిణీ చేశారు. సబ్సిడీ శనగ విత్తనాలను రైతుల సమక్షంలో నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల మండలానికి 500 క్వింటాల్స్ శనగ విత్తనాలు మంజూరు కాగా అందులో 282 క్వింటాలకు రైతులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. పులివెందుల మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో ఈరోజు,రేపు లోపల సబ్సిడీ శనగ విత్తనాల పంపిణీ పూర్తవుతుందని తెలిపారు. శనగ విత్తనాలు సాగు చేసే రైతులు విత్తే ముందు విత్తనశుద్ధి తప్పనిసరిగా చేసుకోవాలని తెలిపారు. విటావ్యాక్స్ పవర్ ఒక కేజీ విత్తనాలకు 2 గ్రామ్స్, లేదా ట్రైకోడెర్మా విరిడి ఒక కేజీ విత్తనాలకు 8 గ్రాములు.పై రెండింటిలో ఏదైనా ఒకదానితో రైతులు విత్తన శుద్ధి చేసుకోవాలని తెలిపారు. విత్తన శుద్ధి చేసుకోవడం వల్ల విత్తనం ద్వారా సంక్రమించే తెగుళ్ళ నే కాకుండా భూమి ద్వారా సంక్రమించే తెగుళ్లను కూడా అరికట్టవచ్చని తెలిపారు. అనంతరం ఎర్రిపల్లె గ్రామంలో సబ్సిడీ శనగ విత్తనాల నాణ్యతను పరిశీలించి రైతులకు శనగ విత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్రం సిబ్బంది శివ ప్రసన్న, అనూష మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అంకాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణం పార్నపల్లి రోడ్డు సమీపంలో నడిబొడ్డున కొలువై ఉన్న అంకాలమ్మ తల్లికి ఆదివారం ప్రత్యేక పూజలు ఆలయ ప్రధాన అర్చకులు సురేష్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం ఉదయాస్తమాన అమ్మవారికి పంచామృ తాభిషేకం, సహస్రనామార్చన, కుంకు మార్చన, తదితర పూజా కైకర్యాల అనంతరం పట్టు వస్త్రాలతో అమ్మవారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ బ్యాటరీ ప్రసాద్ మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి ఆశీస్సులు అందుకొని మొక్కులు చెల్లించుకోవడం జరుగు తుందని, ప్రతి ఆదివారం ఆలయానికి వస్తున్నటువంటి భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక చర్యలు ఏర్పాటు చేస్తూ జాగ్రత్తలు వహిస్తున్నామని తెలిపారు.అనంతరం ఆలయ నిర్వహణ ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు ఎండోమెంట్ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు అన్ని వసతులు కల్పించాం

## పోలతల ఈవో, చైర్మన్ వెల్లడి




**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** మండలంలోని ప్రముఖ శైవ క్షేత్రం పొలతల దేవస్థానంలో రెండవ కార్తీక సోమవారం సందర్భంగా భక్తులకు సౌకర్య వంతంగా చేశామని కోనేరు, చలువ పందిళ్ళు, క్యూ లైన్లు, నీటి సౌకర్యం, వాహన పార్కింగ్ వసతి, మరుగుదొడ్ల వంటి సౌకర్యాలను కల్పించామని, దర్శనానికి వచ్చిన భక్తులు ఆ గౌరీ మల్లికార్జున స్వామిని దర్శించుకుని అప్రమత్తతతో తమ తమ నివాసాలకు చేరుకోవాలని దేవస్థానం ఈవో కృష్ణ నాయక్, చైర్మన్ సిరిగిరెడ్డి రాజారెడ్డిలు పేర్కొన్నారు..

# సి ఎమ్ ఆర్ ఎఫ్ పేదలకు భరోసా

## లబ్ధిదారులకు సి ఎమ్ ఆర్ ఎఫ్ చెక్కులు అందజేత ఎమ్మెల్సీ

**పులివెందుల మేజర్‌న్యూస్ :** ప్రజల కష్టాల్లో అండగా నిలుస్తూ, పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారు. ఈ క్రమంలో, ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను ఆయన ఆదివారం పులివెందులలోని వారి నివాసం నందు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి చొరవతో మంజూరైన సుమారు 40 మంది లబ్ధిదారులకు సంబంధించిన, దాదాపు Rs. 46 లక్షల రూపాయల.సి ఎమ్ ఆర్ ఎఫ్ చెక్కులను ఆయన స్వయంగా వారికి అందజేశారు. భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ప్రజలకు ఆపదలో అండగా నిలిచే శక్తివంతమైన పథకం.ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందడం ఎంత ముఖ్యమో, వైద్యం ఖర్చుల భారం తగ్గించడం కూడా అంతే ముఖ్యం. సాధారణ ప్రజల ఆరోగ్యం, విద్య, జీవనోపాధి కోసం ప్రభుత్వం కృషి చేస్తోంది. సంక్షేమ పథకాల ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడమే ప్రభుత్వం



లక్ష్యమని శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో మోపూరి దేవస్థానం చైర్మన్ ఓబుల్ రెడ్డి రమణారెడ్డి, కడప పార్లమెంట్ కార్యదర్శి బొజ్జ మైసూరా రెడ్డి , తాళ్ళపల్లి వెంకటేశ్వర్లు, జ్ఞానేశ్వర్ నాయుడు , ఓబుల్ రెడ్డి శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీఐ బాల మద్దిలేటికి బైబిల్ అందజేత

**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** కడప నగరం, సికె దిన్నే పోలీస్ స్టేషన్ లో ఇటీవలే సీఐగా బాధ్యతలు చేపట్టిన బి. బాల మద్దిలేటిని కృపా కాలనీకి చెందిన న్యూ నేటివ్ కృపా మినిస్ట్రీస్ అధ్యక్షులు పాస్టర్ పి.మహేష్, ఆయన కుమారుడు పి. రవితేజ, బుడగజంగం ప్రెసిడెంట్ డి. శ్రీరాములు,ధూపం రాజు కలిసి సీఐ బాల మద్దిలేటిని మర్యాదపూర్వకంగా కలిసి బైబిల్ గ్రంథాన్ని ఆధ్యాత్మిక కరపత్రాన్ని అందజేసి, శాలువాతో సత్కరించారు. పాస్టర్ పి.మహేష్ మాట్లాడుతూ కడప జిల్లా మతసామరస్యతకు మంచి పేరు గాంచిన ఈ ప్రాంతంలో మత సంబంధమైన ఘర్షణలు జరగకుండా చొరవ చూపి, మత స్వేచ్ఛను కాపాడలని సిఐని కోరారు. ముఖ్యంగా సీఐ బాల మద్దిలేటిపై యేసు క్రీస్తు ఆశీస్సులు మెండుగా ఉండాలని, ఆయనకు మంచి ఆరోగ్యం, భద్రత లభించాలని, అదే విధంగా ఆయన భవిష్యత్తులో మరింత ఉన్నత పదవులు పొందాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సీఐ బాల మద్దిలేటి గతంలో కూడా ఆయా స్టేషన్లలో పనిచేసిన సమయంలో ప్రజలకు సమర్థవంతంగా రక్షణ కల్పించిన తీరును ఆయన నిజాయితీని



అభినందించారు. సీఐ బాల మద్దిలేటి మాట్లాడుతూ పాస్టర్ మహేష్ కుటుంబం నిరంతరం దైవ సేవతోపాటు సమాజ సేవలు అందించడం సంతోషకరమని, ప్రజలందరి క్షేమం కొరకు ప్రార్థనలు చేయాలని ఆకాంక్షించారు

# నానబెట్టిన మెంతులు తింటే ఏమవుతుంది?

## - వీటిలో విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్, ఔషధ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** ప్రతి రోజూ ఉదయం నానబెట్టిన మెంతులు తినడం అనేది ఒక ఆరోగ్యకరమైన అలవాటు. మెంతులు సాంప్రదాయ వైద్యంలో మరియు ఆయుర్వేదంలో ఎంతో ప్రసిద్ధి చెందాయి. వీటిలో విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్, మరియు ఇతర ఔషధ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. మెంతులను నానబెట్టి తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఇప్పుడు ప్రతి రోజూ ఉదయం నానబెట్టిన మెంతులు తినడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరంగా చూద్దాం. నానబెట్టిన మెంతులు జీర్ణ వ్యవస్థ పనితీరును మెరుగుపరుస్తాయి. వీటిలో అధిక పీచు ఉండడంతో, జీర్ణ క్రియలు సజావుగా కొనసాగుతాయి. కడుపు ఉబ్బరం, అజీర్ణం మరియు గ్యాస్ సమస్యలను తగ్గించడం లో మెంతులు సహాయపడతాయి. ప్రతి రోజూ ఉదయం వీటిని తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. మెంతులు ఆకలి నియంత్రణలో సహాయపడతాయి, ఎందుకంటే ఇవి ఆహారం తిన్న తర్వాత కూడా ఎక్కువ సమయం పాటు కడుపు నిండిన భావాన్ని కలిగిస్తాయి. ఈ కారణంగా అధిక ఆహారాన్ని తినకుండా ఉండటం సులభమవుతుంది. ఫైబర్ అధికంగా ఉ ఒడడం వల్ల జీర్ణవ్యవస్థ నెమ్మదిగా ఆహారాన్ని జీర్ణం చేస్తుంది. ఇది బరువు తగ్గడానికి దోహదం చేస్తుంది. క్రమంగా, ఇది శరీర కొవ్వును కరిగించడంలో సహాయపడుతుంది. నానబెట్టిన మెంతులు షుగర్ లెవల్స్ ను క్రమబద్ధీకరించ డంలో సహాయపడతాయి. వీటిలో ఉండే గాలాక్టోమన్నాన్స్ అనే ద్రవీభవించే పీచు రక్తంలో చక్కెరశాతం వేగంగా పెరగకుండా చూస్తుంది. ముఖ్యంగా డయాబెటిస్ ఉన్నవారికి మెంతులు మంచి సహజ ఔషధంగా ఉపయోగపడతాయి. రక్తంలో ఇన్సులిన్ రోగనిరోధకతను మెరుగు పరచడంలో కూడా ఇవి సహాయపడతాయి. ప్రతి రోజూ నానబెట్టిన మెంతులు తినడం వల్ల శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. ఇది గుండె ఆరోగ్యానికి మంచిది. ఎందుకంటే అధిక కొలెస్ట్రాల్ హృదయ సంబంధిత సమస్యలకు దారితీస్తుంది.మెంతుల్లో ఉండే సపోనిన్స్ అనే పదార్థాలు కొలెస్ట్రాల్ను శరీరంలో పీల్చుకోకుం డా నిరోధిస్తాయి, దాంతో గుండె సంబంధిత సమస్యలు తగ్గుతాయి. మెంతులు కేవలం లోపల నుండే కాదు,



చర్మానికి కూడా ఎంతో మంచివి. ఇవి యాంటీ ఆక్సిడెంట్లతో నిండి ఉండటంతో శరీరంలో తాకిడిని తగ్గించి, చర్మం ఆరో గ్యంగా, కాంతివంతంగా ఉంచుతాయి. మొటిమలు, ముడతలు, చర్మపు సమస్యలు తగ్గించడంలో కూడా మెంతులు సహాయపడతాయి. నానబెట్టిన మెంతుల రసం తీసుకొని ముఖానికి అప్లై చేస్తే చర్మం మెరిసిపోతుంది. నానబెట్టిన మెంతులను జుట్టు ఆరోగ్యం కోసం కూడా అద్భుతమైనవి. ఇవి జుట్టు వేర్లను బలపరచి, జుట్టు రాలడాన్ని తగ్గిస్తాయి. మెంతులలో ఉన్న ప్రొటీన్లు మరియు ఐరన్ జుట్టు పెరుగుదలలో సహాయపడతాయి. జుట్టు సమస్యలతో బాధపడేవారు మెంతులను తినడంతో పాటు, మెంతుల పేస్టును తలకు అప్లై చేయడం ద్వారా జుట్టు రాలడాన్ని తగ్గించవచ్చు. నానబెట్టిన మెంతులు హార్మోన్ అసమానతలతో బాధపడే మహిళలకు ఎంతో మేలు చేస్తాయి. ఇది మాసిక చక్రాలు సక్రమంగా ఉండేందుకు మరియు పీసీఓఎస్ సమస్యలను నియంత్రించడంలో మెంతులు సహాయపడుతుంది.

# నిగర్వి,నిర్మల ధర్మపరుడు 'రామ ముని రెడ్డి'

## ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి



**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** మారుమూల గ్రామం సామాన్య రైతు కుటుంబం లో పుట్టి అంచలంచెలుగా ఎదిగి 1983లో కడప శాసనసభకు పోటీ చేసి అత్యధిక మెజార్టీతో గెలిచి కేవలం 32 సంవత్సరాల వయసులోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా పనిచేసిన నిగర్వి, నిర్మల ధర్మపరుడు శిరిగిరెడ్డి రామముని రెడ్డి అని వైయస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అన్నారు. స్థానిక ద్వారకా నగర్ లో ఉన్న శ్రీకృష్ణాలయం సమావేశ మందిరంలో ఆదివారం వైయస్సార్ కడప జిల్లాల రచయితల సంఘం ఆధ్వర్యంలో రామముని రెడ్డి రచించిన స్వీయ చరిత్ర నా స్మృతి పథంలో... పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ స్వీయ చరిత్ర రాయడం కత్తి మీద సాము లాంటిదని, అయితే రామముని రెడ్డి చాలా జాగ్రత్తగా రాశారని, ఆయన జీవితం లో ఏదైతే చేశారో అది మాత్రమే రాశారని, నేటి యువతకు ఇలాంటి పుస్తకాలు మార్గదర్శకాలుగా ఉపయోగ పడతాయన్నారు. ముఖ్య అతిథిగా డాక్టర్ విద్వాన్ గానుగపెంటరావు ప్రసంగిస్తూ రాము ముని రెడ్డి నాకు గత 40 సంవత్సరాల నుండి పరిచయమని, నిర్దిష్టమైన ఆశయాలతో, నిస్వార్థ ప్రజా సేవకునిగా పేరు తెచ్చుకున్నారన్నారు. డాక్టర్ పెద్దిరెడ్డి నీలవేణి పుస్తక సమీక్ష చేస్తూ రామ ముని రెడ్డి బాల్యం నుండి తన జీవితంలో జరిగిన ప్రధాన సంఘటనలను సామాన్యులకు కూడా అర్థమయ్యే తీరులో రాశారని, ఆయన చిన్నప్పటినుండి సేకరించిన సూక్తులను కూడా ఈ పుస్తకలో ప్రచురించడం ముదావా హమన్నారు. విశిష్ట అతిథిగా డాక్టర్ తవ్వా వెంకటయ్య మాట్లాడుతూ రామ మునిరెడ్డి రాజకీయాల నుండి విరమించి పూర్తిగా ఆధ్యాత్మిక చింతనలో జీవితాన్ని గడపడం ఆయన ఉన్నతమైన వ్యక్తిత్వానికి నిదర్శనమన్నారు. మరో విశిష్ట అతిథి డాక్టర్ అనుగూరు చంద్రశేఖర రెడ్డి తన ప్రసంగంలో ఈ స్వీయ చరిత్ర ద్వారా ఆయన చేసిన అనేక మంచి కార్యక్రమాలు వెలుగులోకి రావడం శుభ పరిణామన్నారు. ఆత్మీయ అతిథిగ డా. పొదిలి నాగరాజు మాట్లాడుతూ 1993లో సుందర చైతన్య స్వామి వారిని కడపకు ఆహ్వానించి ఆయనతో 18 రోజులు గీతా జ్ఞాన యజ్ఞం చేయించిన ఘనత ఆయనదేనన్నారు. మరో ఆత్మీయ అతిథి భూమిరెడ్డి స్వరూపారాణి మాట్లాడుతూ కడపలో ఇంత అద్భుతమైన శ్రీకృష్ణాలయ నిర్మాణంలో రాము ముని రెడ్డి పోషించిన పాత్ర ఘననీయమైందన్నారు. డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి పుస్తక రచయితను ప్రశంసిస్తూ పద్యాలను ఆలపించారు. వైయస్సార్ జిల్లా రచయితల సంఘం కార్యవర్గ సభ్యులు రచయిత రామ ముని రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఆయన స్పందిస్తూ నా పుస్తకాన్ని ఇంత చక్కగా ఆవిష్కరించి. సత్కరించిన రచయితల సంఘం వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో రామముని రెడ్డి సతీమణి కందుల లక్ష్మీదేవమ్మ, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, అభిమానులు, సాహిత్యకారులు, ఆధ్యాత్మిక చింతనాపరులు పాల్గొన్నారు. మగోపాల్ రెడ్డి చొరవతో మంజూరైన సుమారు 40 మంది లబ్ధిదారులకు సంబంధించిన, దాదాపు =ం. 46 లక్షల రూపాయల.సి ఎమ్ ఆర్ ఎఫ్ చెక్కులను ఆయన స్వయంగా వారికి అందజేశారు. భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ప్రజలకు ఆపదలో అండగా నిలిచే శక్తివంతమైన పథకం.ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందడం ఎంత ముఖ్యమో, వైద్యం ఖర్చుల భారం తగ్గించడం కూడా అంతే ముఖ్యం. సాధారణ ప్రజల ఆరోగ్యం, విద్య, జీవనోపాధి కోసం ప్రభుత్వం కృషి చేస్తోంది. సంక్షేమ పథకాల ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడమే ప్రభుత్వం లక్ష్యమని శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మోపురి దేవస్థానం చైర్మన్ ఓబుల్ రెడ్డి రమణారెడ్డి, కడప పార్లమెంట్ కార్యదర్శి బొజ్జ మైసూరా రెడ్డి , తాళ్ళపల్లి వెంకటేశ్వర్లు, జ్ఞానేశ్వర్ నాయుడు , ఓబుల్ రెడ్డి శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కార్తీక మాస భద్రావతి భావనారాయణ స్వాముల కళ్యాణం



**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** కడప పద్మశాలి సేవాసంఘం ఆధ్వర్యంలో స్థానిక చిన్నచౌకులో ఉన్న పద్మశాలి కళ్యాణ మండపం నందు వ్యవస్థాపక అధ్యక్షుడు అవ్వారు వెంకటసుబ్బయ్య అధ్యక్షతన శ్రీ భద్రావతి భావ నారాయణ స్వాముల వారి కళ్యాణం,కార్తీక మాస సామూహిక వనభోజనం కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వచ్చిన జిల్లా దేవాదాయ శాఖాధికారి గంజి మల్లిఖార్జున మాట్లాడుతూ ఇటువంటి సామాజిక సేవా కార్యక్రమాలు సమాజంలో సంస్కృతి, నైతిక విలువలు, సేవా భావం పెంపొందించడానికి దోహదం చేస్తాయన్నారు.సంఘం అధ్యక్షుడు అవ్వారు సుబ్బరాయుడు ప్రతి యేటా ఈ కార్యక్రమం చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో భాగంగా పోటీలలో గెలుపొందిన పిల్లలకు బహుమతులు ఇచ్చారు. కమిటీ సభ్యులు బాల యానాదయ్య, రాటాల గోపి,బొడగల వెంకట్రామయ్య, మామళ్ళ చిన్న వెంకట సుబ్బయ్య, పద్మశాలి ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు గునిశెట్టి శ్రీ నివాసులు, లయన్స్ క్లబ్ కార్యదర్శి గునిశెట్టి సాయి, పుత్తా శివరామయ్య, యన్జీవో కాలనీ వెంకట సుబ్బయ్య, పుత్తా వీరభద్రయ్య, భీమిశెట్టి తిరపయ్య, ఆర్థో డా.సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు

# ప్రజా ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నా కూటమి ప్రభుత్వం

- జగన్ నిర్మించిన ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేతుల్లోకి - పేదల అనారోగ్య సృష్టికర్త సీఎం చంద్రబాబు - నరేన్ రామాంజుల రెడ్డి, సత్య సాయినాథ్ శర్మ



**కమలాపురం మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో వైద్య కళాశాలల ప్రైవేటీకరణపై వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ చేపట్టిన వైసీపీ నేతలు, శనివారం కమలాపురంలో నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జ్ నరేన్ రామాంజులరెడ్డి, వైసీపీ రాష్ట్ర ఎస్ఈసీ సభ్యుడు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేద ప్రజల అనారోగ్య సృష్టికర్తగా మారారని విమర్శించారు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేద ప్రజల ఆరోగ్య సంక్షేమం కోసం రాష్ట్రంలో 17 ప్రభుత్వ వైద్య కళాశాలలను ఏర్పాటు చేశారు, ఒకే రాష్ట్రానికి ఒకేసారి ఇంతమంది విద్యార్థులకు వైద్య విద్యను చేరువ చేసిన నాయకుడు దేశంలో జగన్ ఒక్కరే, కానీ ప్రస్తుతం చంద్రబాబు ప్రభుత్వం వాటిని ప్రైవేటీకరణ చేయడం ద్వారా పేదలకు వైద్య విద్యను, వైద్య సేవలను దూరం చేస్తోందని పేర్కొన్నారు, ప్రజల ఆరోగ్య హక్కులను కాపాడేందుకు వైసీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమం మాజీ ముఖ్యమంత్రి జగన్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు, రాబోయే రోజుల్లో ప్రజలకు మేలు చేసే నాయకులను గుర్తించి వారిని గెలిపించాలని వారు కోరారు, ఈ సమావేశంలో కమలాపురం మునిసిపల్ వైస్ చైర్మన్ మారుజోళ్ళ శ్రీనివాసుల రెడ్డి, వైసీపీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఇస్మాయిల్, నాయకులు చెన్నకేశవరెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, నాగరాజా చారి, సాదిక్ గఫార్, సత్యనారాయణ రెడ్డి, నామాల నాగరాజు, రమేష్, సుబ్బన్న, మారుజోళ్ళ రఘునాథరెడ్డి, మునిశేఖర రెడ్డి, షకూర్, ఇర్ఫాన్, మహిళా నాయకురాలు సావిత్రమ్మ, సురేష్, జావీద్, భాస్కర్, మల్లికార్జున రెడ్డి, గుండం కృష్ణారెడ్డి, విజయేందర్ రెడ్డి, కల్లూరు జనార్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల 20వ వార్డులో మెడికల్ కాలేజ్ ప్రైవేటుపరంగా మార్పుకు వ్యతిరేకంగా కోటి సంతకాల కార్య క్రమం వైసిపి శ్రేణుల ఆధ్వర్యంలో నిర్వహించారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు,వైఎస్ అవి నాష్ రెడ్డి సాధనలో,వైయస్ మనో హర్ రెడ్డి ఆధ్వర్యంలో, పులివెందుల పట్టణంలోని 20వ వార్డులో, ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవే టుపరంగా మార్చే ప్రభుత్వ నిర్ణ యానికి వ్యతిరేకంగా కోటి సంత కాల సేకరణ కార్యక్రమం ఆదివారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, యువత, మహిళలు మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని, ప్రభుత్వ నిర్ణయానికి తమ తీవ్ర వ్యతిరేకతను వ్యక్తం చేస్తూ వార్డు ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి సంతకాలు చేపట్టారు. ఈ సందర్భంగా వార్డు పరిధిలో వైసిపి శ్రేణులు ముఖాముఖిగా మాట్లాడుతూ పేదల ఆరోగ్య హక్కు రక్షణ ప్రభుత్వ బాధ్యత అని, ప్రజా వైద్య సేవలను ప్రైవేటు రంగానికి అప్పగించడం పేద విద్యార్థులు మరియు సాధారణ ప్రజల ప్రయోజనాలకు విరుద్ధమని పాల్గొన్న నేతలు తెలిపారు. పులివెందుల పట్టణంలో ప్రారంభమైన ఈ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ప్రజాదరణతో కొనసాగనుంది. సేకరించిన సంతకాలను గవర్నర్ కి సమర్పించి, ప్రభుత్వ ప్రైవేటుపరమైన నిర్ణయానికి వ్యతిరేకంగా ప్రజా అభిప్రాయాన్ని అధి కారికంగా తెలియజేయనున్నట్లు నాయకులు వెల్లడించారు. ఈ కార్య క్రమంలో ఇరికిరెడ్డి వీరారెడ్డి, కొంగనపల్లి ఎద్దుల మారుతి రెడ్డి, ఎద్దుల అర్జున్ రెడ్డి, కొంగనపల్లి విజయ్ కుమార్, కోర విజయభాస్కర్ రెడ్డి, యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి పాల్గొని సంతకాల సేకరణలో చురుకుగా పాల్గొన్నారు.

# కడప కార్పొరేషన్ బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నేతలు

**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** కడప మున్సిపల్ కార్పొరేషన్ అదనపు కమిషనర్ రాకేష్ చంద్ర, టౌన్ ప్లానింగ్ అధికారులు, డాక్టర్ తిరుమలరావు మూకుమ్మడిగా తమను వేధిస్తున్నారని పఠాన్ నజీర్ అహ్మద్ ఖాన్ కుటుంబం శుక్రవారం రాత్రి స్థానిక ఇందిరాగాంధీ సర్కిల్ వద్ద రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సంఘటన గురించి తెలిసిన అనంతరం శనివారం ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు మయానా రహమతుల్లా ఖాన్, పార్టీ నేతలు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా బాధితుడు నజీర్ మాట్లాడుతూ కడప కార్పొరేషన్ అధికారులు వీధిలో ఉన్న తిరుమలరావు తమ కుటుంబాన్ని తీవ్రంగా వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తన ఇంటి పై భాగంలో తాను భవన నిర్మాణం చేపట్టగా సదరు నిర్మాణాలను తొలగించాలని వేధిస్తున్నారని తెలిపారు. అందువల్ల గత్యంతరం లేక కుటుంబంతో కలిసి నిరసన చేయాల్సి వచ్చిందని ఆవేదన చెందారు. తదనంతరం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ మాట్లాడుతూ కడప కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ రాకేష్ చంద్ర, టౌన్ ప్లానింగ్ అధికారులు నజీర్ కుటుంబాన్ని వేధించడం సబబు కాదని స్పష్టం చేశారు. చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉండగా సదరు కుటుంబాన్ని వేధింపులకు గురి చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఆక్రమణలపై నోటీసులు ఇవ్వకుండా ఫిర్యాదుదారుడుతో కలిసి నజీర్ కుటుం బాన్ని వేధింపులకు గురి చేయడం, చిత్రహి ంసలు పెట్టడం సమంజసం కాదన్నారు. కడప కార్పొరేషన్ లోని కొంతమంది అధి కారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. బాధితుడికి న్యాయం జరిగే వరకూ కాంగ్రెస్ పార్టీ పూర్తి సహ కారం అందిస్తుందని తెలిపారు. చట్టప రంగా కార్పొరేషన్ అధికారులు చర్యలు తీసుకోకుండా, వ్యక్తిగత స్థాయిలో కక్ష సాధింపు ధోరణి అవలంబించడాన్ని తప్పుపట్టారు. సదరు వీధిలో అన్ని భవనాలకు ఆక్రమణల తొలగింపు మార్కింగ్ లు ఉన్నప్పటికీ, ఈ ఒక్క కుటుంబాన్ని మాత్రమే లక్ష్యం చేసుకోవడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు.



## వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి రెడ్యం ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం



**ఖాజీపేట మేజర్‌న్యూస్ :** నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వానికి దమ్ము,ధైర్యం ఉంటే ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ పై తెలుగుదేశం పార్టీ, కూటమి ప్రభుత్వం నిర్వహించే విధంగా ఐవీఆర్ఎస్ ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ చేయాలని వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి కూటమి సర్కార్ కు సవాల్ విసిరారు. ఖాజీపేట మండలం, దుంపలగట్టు గ్రామంలో ఆదివారం రచ్చబండ కోటి సంతకాల కార్యక్రమం రచ్చబండ వద్ద వైఎస్సార్ సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు, కడప పార్లమెంట్ సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డి, వైయస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి, మైదుకూరు మాజీ శాసనసభ్యులు వైఎస్ఆర్సిపి సీనియర్ నేత, శెట్టిపల్లి రఘురామిరెడ్డి సూచనలతో .... వైయస్ఆర్సీపీ రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, వైఎస్ఆర్సిపి నేత, కేసీ కెనాల్ ప్రాజెక్ట్ మాజీ వైస్ చైర్మన్ రెడ్యం చంద్రశేఖర్ రెడ్డి ల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున వైసీపీ శ్రేణులు పాల్గొనగా దిగ్విజయమైంది.ముందుగా వైఎస్ఆర్సిపి నేతలు రెడ్యం సోదరులు,రెడ్యం నాగేశ్వర్ రెడ్డి, మల్లెం వెంకటరామిరెడ్డి, ఇండ్ల వెంకటరెడ్డి, తవ్వా సుబ్బారెడ్డి పెద్ద ఎత్తున మహిళలు రెడ్యం లక్ష్మీ ప్రసన్న , రెడ్యం అరుణాదేవి వరుసగా సంతకాలు చేశారు .అనంతరం పెద్ద ఎత్తున పాల్గొన్న వైఎస్ఆర్సిపి శ్రేణులు సంతకాలు చేశారు.లిఈ సందర్భంగా రెడ్యం సోదరులు మాట్లాడుతూ... 15 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన నారా చంద్రబాబు నాయుడు ఒక్క ప్రభుత్వ మెడికల్ కాలేజీని తేలేనప్పుడు 10 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేసే నైతిక హక్కు ఎక్కడిదని వారు నిలదీసారు. భారత దేశ చరిత్ర లో ఏ ముఖ్య మంత్రి చెయ్యలేని విధంగా కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి 17మెడికల్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలను సాధించడం ఒక్క వై యస్ జగన్ కే సాధ్యం అని వారు కొనియాడారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ను నారా చంద్రబాబు నాయుడు సర్కార్ విరమించుకోకపోతే చరిత్ర హీనులుగా మిగిలిపోతారని వారు తీవ్రంగా హెచ్చరించారు. కూటమి సర్కార్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేస్తే లక్ష కోట్ల విలువైన ప్రజల ఆస్తులు ప్రైవేట్ పరం అవుతాయని, పేద,మధ్య తరగతి విద్యార్థులు వైద్య విద్యకు, పేద ప్రజలు ఉచిత వైద్యానికి దూరం అవుతారని వారు పేర్కొన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ప్రైవేటీకరణను విరమించుకోకపోతే జగన్ నేతృత్వం లోని వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని రెడ్యం సోదరులు తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ శ్రేణులు, మహిళలు పాల్గొనగా వారందరికీ రెడ్యం సోదరులు కృతజ్ఞతలు తెలిపారు.

## కొనసాగుతున్న శ్లోకాల శిక్షణ తరగతులు



**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** సింహాద్రిపురం గ్రామం బైపాస్ రోడ్డు నందు గల గంగమ్మ ఆలయంలో 9వ వారం ఆదివారం కొనసాగుతున్న భగవంతుని శ్లోకాలు మాస్టర్ సునీత, శివపార్వతుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు చురుగ్గా పాల్గొని భగవంతుని శ్లోకాలు సంస్కరణ తరగతులపై పూర్తిగా అవగాహన కలిగే విధంగా భక్తిశ్రద్ధలతో చేపట్టారు. ఈ సందర్భంగా మాస్టర్ మాట్లాడుతూ ప్రతి రెండవ శనివారం ఆదివారం సెలవు రోజులలో సాయంకాలం నాలుగు గంటల నుండి ఐదు గంటల వరకు జరుగుతున్నటువంటి ఉచిత శిక్షణ తరగతులను విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి విద్యార్థిని విద్యార్థి చదువులతోపాటు భగవంతుని శ్లోకాలు సంస్కరణ పై తెలుసుకోవాల్సిన అటువంటి ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యాగంటి బాలకృష్ణారెడ్డి విద్యార్థిని విద్యార్థులు మాస్టర్లు పాల్గొన్నారు.

## భక్తిపారవశ్యముతో అనంతగిరి క్షేత్రం

**భక్తి ప్రవచనాలు సాంస్కృతి కార్యక్రమాలతో అలరించిన అనంతగిరి**
**– ఓంకార క్షేత్ర కమిటీ ఆధ్వర్యంలో కార్తీక వనభోజన మహోత్సవం**

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ పట్టణంలోని అనంతగిరి క్షేత్రమునందు భక్తిపార్వసముతో అలరించాయి.ఓంకార క్షేత్ర అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం హిందూ బంధువుల కార్తీక వనభోజన మహోత్సవ కార్యక్రమాన్ని ఆదివారం మొట్టమొదటిసారిగా అత్యంత వైభవంగా ఓంకార అభివృద్ధి కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో హిందూ బంధువుల వనభోజన కార్యక్రమం సందర్భముగా అనంతగిరి క్షేత్రంలో వెలిసియున్న శ్రీ మృత్యుంజయ ఆలయములో శివునికి వేకువజాము నుంచి రుద్రాభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ ఓంకార క్షేత్రము గిరి మీద పార్వతీ పరమేశ్వరుల రూపాలను, శివలింగము నందీశ్వరుల రూపాలకు విశేషమైన పూజలు నిర్వహించడం జరిగినది.అనంతరం స్వామిని ప్రత్యేకంగా తెప్పించిన పలు రకాల పుష్పాలతో అత్యంత కను రమణీయంగా అలంకరించి భక్తులకి దర్శన భాగ్యం కలిగించారు. స్వామివారి అభిషేక కార్యక్రమాన్ని వీక్షించేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి అభిషేక పూజకార్యక్రమాలలో పాల్గొని తిలకించారు. అనంతరం అనంతగిరి క్షేత్రమునందు సాంప్రదాయ పద్ధతిలో స్వామి తురియనంద సరస్వతి గారిచేభక్తి ప్రవచనాలు కార్తీక జ్యోతి ప్రాముఖ్యత సనాతన ధర్మం మానవ జీవన విధానం గురించి చాలా చక్కగా భక్తులకు వివరించారు. కడపకు చెందిన శ్రీకరి నృత్యాలయం కళ్యాణి బృందం వారిచే భరతనాట్యం కూచిపూడి పలు సాంస్కృతిక కార్యక్రమాలు శివ కళ్యాణం ఘట్టం ప్రదర్శన భక్తులను అలరించాయి. అనంతరం ఓంకార క్షేత్ర అభివృద్ధి కమిటీ వారు నిర్వహించిన హిందూ బంధువుల వనభోజన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాద లను ఆరగించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో స్వామివారిని దర్శించుకున్న భక్తులు మాట్లాడుతూ ఓంకార అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన హిందూ బంధువుల వనభోజన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం చాలా అభినందనీయమని అన్నారు. వనభోజన కార్యక్రమాలు పాల్గొనే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలిగించకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసి వచ్చిన ప్రతి భక్తునికి అన్న ప్రసాద లను అందజేయడం సంతోషదాయకం అన్నారు. కార్యక్రమంలో భాగంగా అనంతగిరిక్షేత్రమునందు భక్తి ప్రవచనాలతో పాటు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించడం పట్ల భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలోఓంకార క్షేత్ర అభివృద్ధి కమిటీ సభ్యులు డాక్టర్ శంభూ ప్రసాద్, మాజీ ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కే,వి సుబ్బారావు,ఆవోప సెక్రెటరీ సి,వి నాగేశ్వరరావు, పెద్దిరెడ్డి సతీష్ రెడ్డి, అశోక్ రెడ్డి, డిష్ రామయ్య విశ్వహిందూ పరిషత్, రాష్ట్రీయ స్వయంసేవక సంఘ సభ్యులు, శ్రీ బద్దెన కళా పీఠం సభ్యులు, బద్వేల్ పట్టణంలోని అన్ని సామాజిక వర్గాల సంఘాల సభ్యులు, రామకృష్ణ సేవా సమితి సభ్యులు, పట్టణంలోని ప్రముఖులందరూ పాల్గొనడం జరిగింది. ఇందులో భాగంగా బద్వేలు పట్టణము మరియు పరిసర ప్రాంతాల్లోని హిందూ బంధువులందరూ పాల్గొని కార్యక్రమం విజయవంతం చేసినందుకు శ్రీ ఓంకార క్షేత్ర అభివృద్ధికమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు. హిందూ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..వైభవంగా ప్రారంభమైన హిందూ బంధువుల బైక్ ర్యాలీ..ఓంకార క్షేత్ర అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్తీక మాస హిందూ బంధువుల వనభోజనాల కార్యక్రమానికి ముందుగా నెల్లూరు రోడ్డులోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద నుండి భారీ స్థాయిలో బైక్ ర్యాలీతో జై హనుమాన్, జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ భక్తిశ్రద్ధలతో భక్తి పాటలు పాడుకుంటూ ఓంకారం జండాలతో ప్రధాన రహదారుల వెంబడి భారీ ర్యాలీతో హిందూ బంధువులు అనంతగిరి క్షేత్రం చేరుగాని క్షేత్రములో వెలిసియున్న మృత్యుంజయని స్వామివారి ని దర్శించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు అనంతరంహిందూ వనభోజనాల మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు..



## అక్షర దానం అన్ని దానాలలో ఉన్నతమైనది

### అక్షరాలు మనిషి జీవితాన్ని గెలుపు మెట్లు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్ ప్రత్యేక క్యాంపు డే-4 ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ యు.శ్రీనిత అధ్యక్షతన జిల్లా పరిషత్ ఉర్దూ హై స్కూల్ ఇస్లాంపురం,పులివెందుల నందు జరిగినది.ఈ కార్యక్రమంలో యోగివేమన యూనివర్సిటీ ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎన్.వెంకటరామిరెడ్డి పాల్గొని అన్నదానం వస్త్ర దానం ప్రాణదానం కన్నా జ్ఞాన దానం ఉన్నతమైనది. విద్య అనేది చీకటి నుండి వెలుగులోనికి వెళ్లే ఉద్యమం. వారసత్వంగా ఎన్ని కోట్లు వచ్చినా ఉంటాయో లేదో తెలియదు కానీ అక్షర జ్ఞానం వస్తే మాత్రం ఎవరు దోచు కెళ్లలేరు.ఎంతమందికి దానం చేసిన తరగని నిధిద అక్షర జ్ఞానం అని తెలియ చేస్తూ వాలంటీర్లు పాల్గొన్న తీరును,చేస్తున్న పనులను చూసి అభినందించారు.ఎస్.రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ మన దగ్గర ఉన్నది ఏదైనా పంచుకుంటే తగ్గుతుందేమో కానీ విద్యాదానం పంచుకుంటేనే జ్ఞానం పెరుగుతుంది అని, భారతదేశాన్ని అక్షర జ్ఞానంతో నింపి వెలిగించాలని తెలియజేస్తూ వాలంటీర్లు ఇస్లాంపురం ప్రజలకు స్కూల్ విద్యార్థులకు అందిస్తున్న సేవలను చూసి అభినందించారు. డాక్టర్ యు.శ్రీనిత మాట్లాడుతూ ఓనామాలతో మొదలైన అక్షరాలు మనిషి జీవితాన్ని గెలుపు మెట్లు.చదువు సంస్కారాన్ని నేర్పుతుంది విజ్ఞానాన్ని అందిస్తుంది నలుగురిలో విలువ పెంచుతుంది మనిషి జీవితానికి దారి చూపుతుంది,ఓ గమ్యం ఏర్పరుస్తుంది.అందరికీ చదువు అందరి బాధ్యత.మాట్లాడే ముందు గొప్పగా ఆలోచించాలి కానీ గొప్పగా ఆలోచించే ముందు మంచి పుస్తకం చదవాలి, కనుక అక్షర జ్ఞానం ప్రతి ఒక్కరికి విలువలని ఇస్తుందని తెలియజేస్తూ ఇస్లాంపురం వీధులలో అక్షర జ్ఞానం గురించి ర్యాలీని నిర్వహించి,ప్రజలను చైతన్య పరచడం జరిగినది. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు సుస్మిత పూజిత పూజిత మోక్షిత ఉపన్యాసం చేశారు.

## ఉద్దికట్ట వీధిలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం.

### హాజరైన ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** బద్వేలు నియోజకవర్గం పోరుమామిళ్ల పట్టణంలోని ఉద్దికట్ట వీధిలో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా 'కోటి సంతకాల సేకరణ' కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్ర ప్రజల ఆరోగ్య రక్షణకు చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుందని గుర్తుచేశారు. పేదలకు మెరుగైన వైద్య సేవలు మరియు వైద్య విద్య అందుబాటులోకి తేవడానికి రూ.8 వేల కోట్ల వ్యయంతో ప్రతి జిల్లాలో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారని తెలిపారు.2019 వరకు రాష్ట్రంలో కేవలం 11 ప్రభుత్వ మెడికల్ కళాశాలలు మాత్రమే ఉండేవని, వైఎస్ జగన్ పాలనలో 2023-24 నాటికే ఐదు కొత్త మెడికల్ కళాశాలల్లో తరగతులు ప్రారంభమైనట్లు తెలిపారు. అయితే ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఆ కళాశాలలను ప్రైవేటీకరణ దిశగా నడిపిస్తోందని తీవ్రంగా విమర్శించారు.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ 'కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమం' ప్రారంభించామని తెలిపారు. ప్రజలు, విద్యార్థులు, యువత, మహిళలు అందరూ ఈ ఉద్యమంలో భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. పంచాయతీ స్థాయిలో ప్రతి ఇంటికి వెళ్లి సంతకాల సేకరణతో పాటు 'ప్రజా వైద్యం- ప్రజల హక్కు' పేరుతో రూపొందించిన కరపత్రాలను పంపిణీ చేయాలని సూచించారు. ఈ ఉద్యమం కేవలం ఒక కార్యక్రమం కాదు, ప్రజల హక్కుల కోసం జ0రిగే పోరాటమని ఎమ్మెల్సీ అన్నారు. అలాగే వైఎస్ జగన్ హయాంలో ఈ ఉద్దికట్ట వీధిలో అండర్ డ్రైనేజ్ మరియు సిసి రోడ్ల వంటి అభివృద్ధి పనులు చేపట్టామని ప్రస్తుతం స్థానిక ముస్లిం మైనారిటీ మహిళల అభ్యర్థన మేరకు రూ.10 లక్షల వ్యయంతో మిగిలిన సిసి రోడ్డు పనులను పూర్తి చేస్తాం అన్నారు.అలాగే ఆ వీధి ప్రజల కోరిక మేరకు కమ్యూనిటీ హాల్ నిర్మాణం కూడా చేపడతాం" అని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, పార్టీ మండల కన్వీనర్ సీఎం భాష, వైస్ ఎంపీపీ రాజశేఖర్, మాజీ సింగల్ విండో చైర్మన్ పోరుమామిళ్ల మండల అబ్జర్వర్ ఓబుల్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి, జిల్లా ప్రచార విభాగ అధ్యక్షులు రాజీవ్ భాష, ఎంపీటీసీలు ఇషాక్, గురప్ప, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు పొదిలి మస్తాన్ మనీ,వార్డు మెంబర్లు మహబున్నిసా (బడిబచ్చి) సుబ్బారావు, , సచివాలయం అబ్జర్వర్ డాక్టర్ మాబు, పార్టీ నాయకులు బాలుడు, బూత్ కన్వీనర్ షరీఫ్, హుస్సేన్ పీరా, పలుకూరి రాముడు, సుబ్బరాజా, అబ్దుల్, గౌస్ జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షుడు సాయి నారాయణరెడ్డి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్యం - ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ

### నాగరాజుపేటలో కోటిరెడ్డి మహిళా కళాశాల
### – ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల స్ఫూర్తిదాయక కార్యక్రమం..

**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరం రెండవ రోజు కార్యక్రమంలో భాగంగా నాగరాజుపేట ప్రాంతంలో ప్రాథమిక ఆరోగ్యం మరియు ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీని నిర్వహించారు, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పి. శచీదేవి నాయకత్వంలో వాలంటీర్లు ప్లకార్డులు పట్టుకుని వీధుల గుండా ప్రదర్శన చేశారు, వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యకరమైన ఆహారం, వారానికి ఐదు రోజులు కనీసం అరగంట నడక, రోజూ 10 నిమిషాల మెడిటేషన్ వంటి అలవాట్లు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయని ప్రజలకు తెలియజేశారు, ర్యాలీ సందర్భంగా వాలంటీర్లు స్థానికులు, పాదచారులు, షాప్ కీపర్లతో ముచ్చటించి సీజనల్ వ్యాధులు, ఎయిడ్స్, పొగ తాగడం, మద్యపానం, మత్తు పదార్థాల వినియోగం వలన కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమాన్ని సమర్థంగా నిర్వహించిన ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పి. శచీదేవి , విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. సలీం భాష అభినందించారు..

## శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి తమిళనాడు ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్:** జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి 417 వ జయంతి మహోత్సవం సందర్భంగా బ్రహ్మంగారిమఠం మండల స్థానిక స్వామి నివాస గృహ వీధి యందు గత పది సంవత్సరాలుగా జగద్గురు శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర అన్నదాన ట్రస్ట్ (తమిళనాడు) నిర్వహిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర నలుమూలల నుండి విచ్చేసినటువంటి భక్తులకు స్వాములకు అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తమిళనాడు అన్నదాన ట్రస్ట్ అధ్యక్షులు ఏ జయ రామన్ సెక్రటరీ రవిచంద్రన్ కోశాధికారి సుందరరాజన్ ఉపాధ్యక్షులు విఎస్ వీరబ్రహ్మం సంయుక్త కార్యదర్శిలు డి బాబు ఎస్ మణిక్యం వారితోపాటు స్థానికంగా గత పది సంవత్సరాలుగా అన్ని సహాయ సహకారాలు అందిస్తున్నటువంటి పి.జగదీష్, పత్తివెంకటేశ్వర్లు, కుళ్లాయప్ప, కస్వ రాజు శివకుమార్ బంగారు వినయ్ కుమార్ లకు ట్రస్టు పెద్దలు సన్మానం చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని జయప్రదం చేసిన స్థానికులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## బద్వేల్ ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో గౌరమ్మకు ప్రత్యేక పూజలు



**బద్వేల్, మేజర్‌న్యూస్:** బద్వేల్ ఆర్యవైశ్య మహిళా మండలి స్టేట్ ఉపాధ్యక్షురాలు కొండపల్లి దేవి మహిళా మండలి అధ్యక్షురాలు దేవతి లలిత ఆధ్వర్యంలో స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానము నందు కార్తీక మాసం పురస్కరించుకొని ఆనవాయితీగా వస్తున్న కార్యక్రమంలో భాగంగా ఆర్యవైశ్య మహిళలు పసుపు కొమ్ములను దంచి పసుపుతో సాంప్రదాయ బద్ధంగా గౌరమ్మను ప్రతిష్టించుట తోపాటు వివిధ రకాల పుష్ప అలంకరణలతో అలంకరించారు. అనంతరం గౌరమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం. ఆర్యవైశ్య మహిళలు గౌరమ్మను మంత్రోచ్చారణ నామాలు పటిస్తూ పురవీధుల గుండా గౌరమ్మను భక్తిశ్రద్ధలతో ఊరేగింపుగా బయలుదేరి బద్వేల్ పట్టణ సమీపంలోని నంది పల్లె వద్ద వెలిసియున్న గంగమ్మ దేవాలయం సమీపంలోప్రవహిస్తున్ననదీ జలాలలో గౌరమ్మకిపూజలు నిర్వహించిన అనంతరం అమ్మవారిని నదీ జలాలలో విడిచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వందవాసి ధనమ్మ చలపాటి కృష్ణకుమారి వల్లంకొండు శారద, తులసి, వరలక్ష్మి, తులసి, వసుంధర ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు.

## గంగా రాజరాజేశ్వరీ సమేత రామలింగేశ్వర స్వామి వారికి తెప్పోత్సవం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక రామేశ్వరంలో వున్న రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో ఆదివారం తెప్పోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్తీక ద్వాదశి సందర్భంగా స్థానిక పెన్నానదిలో గంగా రాజరాజేశ్వరీ దేవి సమేత రామలింగేశ్వర స్వామి వారిని తీసికొని వచ్చి, తెప్పోత్స వం మహోత్సవం నిర్వహిం చారు. అనంతరం ఆలయానికి గ్రామోత్సవం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## ప్రయోగాత్మక విద్యలో వైవియు వృక్షశాస్త్ర శాఖ

### ఐదు రోజుల బొటానికల్ టూర్‌లో విద్యార్థులు



**వై.వి.యు. పెండ్లిమర్రి. మేజర్‌న్యూస్:** యోగివేమన విశ్వవిద్యాలయం, వృక్ష శాస్త్ర శాఖ తరగతిలో బోధించడం మే కాకుండా విద్యార్థుల క్షేత్ర సందర్శన తో ఆచరణాత్మకంగా బోధించే విధానాన్ని అనుసరిస్తోంది. ఆ శాఖ విభాగాధిపతి ప్రొఫెసర్ చంద్ర ఓబుల్ రెడ్డి, ప్రొఫెసర్ ఏ మధుసూదన్ రెడ్డిల పర్యవేక్షణలో కోయంబత్తూర్ ఫారెస్ట్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్, తమిళనాడు అగ్రికల్చర్ యూనివర్సిటీ, బొటానికల్ సర్వే ఆఫ్ ఇండియా ను విద్యార్థులు సందర్శించారు. ఊటీ ప్రభుత్వ బొటానికల్ గార్డెన్, దోబబెట్ట, ఔషధ మొక్కల అభివృద్ధి ప్రాంతం, పైన్ ఫారెస్ట్ ల్లోకి వెళ్లి మొక్కల గురించి , ప్రయోగాత్మక విధానాల గురించి అవగాహన పొందారు. అరుదైన మొక్కలను సేకరించి, నమోదు చేసుకున్నారు. ఐదు రోజుల బొటానికల్ టూర్ తమకెంతో జ్ఞానాన్ని ఇచ్చిందని విద్యార్థులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వృక్ష శాస్త్ర అధ్యాపకులకు వై.వి.యూ. అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆచార్యులు చంద్రబాబు రెడ్డి, మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల ప్రత్యక్ష జ్ఞానము పరిశోధనల దృష్టి వైపు తీసుకెళుతుందని స్పష్టం చేశారు. ప్రతి ఏటా విద్యార్థులకు బొటానికల్ టూర్ నిర్వహిస్తున్నామని తెలిపారు.

## వైసిపి కోటి సంతకాల ప్రజా ఉద్యమం పోస్టర్ ఆవిష్కరణ



**అట్లూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజ్ లను ప్రైవేట్ వ్యక్తులకు సీఎం చంద్రబాబు అప్పనంగా కట్టబెట్టడాన్ని వ్యతిరేకిస్తూ వైసిపి పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ఆదేశాల మేరకు ఆదివారం అట్లూరు మండలం వేమలూరు గ్రామంలో వైసిపి మండల అధ్యక్షుడు ముడమాల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కోటి సంతకాల ప్రజా ఉద్యమం కార్యక్రమాన్ని ఆయన సంతకం చేసి ప్రారంభించారు అనంతరం పోస్టర్ ను పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాలకు వైద్య విద్యనందించాలనే లక్ష్యంతో 17 మెడికల్ కాలేజీలను గత ప్రభుత్వంలో జగనన్న ఏర్పాటు చేశాడని ఇప్పుడు కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని విస్మరించి తమ స్వార్ధ ప్రయోజనాల కోసం పని చేస్తోందని ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే వరకు వైసిపి పార్టీ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు ప్రైవేటీకరణ పేరుతో జరుగుతున్న దోపిడీని అడ్డుకునేందుకు ప్రతి ఒక్కరూ కూడా భాగస్వామ్యం కావాలని కోరారు ఈ కార్యక్రమంలో మడమాల మహేశ్వర్ రెడ్డి, మాచునూరు రమణా రెడ్డి, చింతకుంట కృష్ణారెడ్డి, రాజవోలు సాయికుమార్ రెడ్డి, రాచంరెడ్డి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురు జూదరుల అరెస్ట్ రూ.2,600 స్వాధీనం

**ఖాజీపేట మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని పాటిమీదపల్లె సమీపంలోని అంకాలమ్మ ఆలయానికి వెళ్లే దారిలో రేకుల షెడ్ వద్ద పేకాట ఆడుతున్న ముగ్గురిని ఖాజీపేట పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సీఐ వంశీధర్ ఆధ్వర్యంలో పోలీసులు ఆదివారం సాయంత్రం ఆకస్మిక దాడి నిర్వహించి ముగ్గురిని అరెస్ట్ చేశారు.వారి వద్ద నుండి రూ. 2,600 నగదు, 52 పేకముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ వంశీధర్ తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎవరినీ వదిలిపెట్టబోమని హెచ్చరించారు. సమాజంలో చట్టం, శాంతి భద్రతలను భంగపరిచే చర్యలపై కఠినంగా వ్యవహరిస్తామని సీఐ వంశీధర్ స్పష్టం చేశారు.జూదం వంటి చెడుఅలవాట్లు కుటుంబాలను, సమాజాన్ని దెబ్బతీస్తాయని ప్రజలు అర్థం చేసుకోవాలని ఆయన సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై మరింత పహారా, ప్రత్యేక దాడులు కొనసాగిస్తామని సీఐ తెలిపారు.

## నాగ నాదేశ్వర స్వామి భక్తులకు మెరుగైన వసతులు

### ఆలయ చైర్మన్ గంగవరం సూర్య సుమన్ రెడ్డి



**ఖాజీపేట, మేజర్‌న్యూస్ :** ఖాజీపేట మండలంలోని పుల్లూరు పంచాయతీలో ప్రసిద్ధి చెందిన నాగ నాదేశ్వర స్వామి కొనలో కార్తీక మాసోత్సవాల సందర్భంగా భక్తులకు మెరుగైన వసతులు కల్పించేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు ఆలయ చైర్మన్ గంగవరం సూర్య సుమన్ రెడ్డి తెలిపారు.ఆయన మాట్లాడుతూ, కార్తీక మాసంలో ప్రతి సోమవారం స్వామివారిని దర్శించుకునేందుకు వేలాదిమంది భక్తులు విచ్చేస్తారని, ఈ నేపథ్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. ఆలయ పరిసరాల్లో పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించి అపరిశుభ్ర ప్రదేశాలను పూర్తిగా తొలగించామని తెలిపారు. వర్షాల కారణంగా దెబ్బతిన్న రహదారులను తాత్కాలికంగా మరమ్మతులు చేయించి, భక్తుల రాకపోకలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.భక్తులు సులభంగా స్వామివారిని దర్శించుకునేలా తాగునీరు, విద్యుత్, పార్కింగ్ వంటి సౌకర్యాలను మెరుగుపరచామని సూర్య సుమన్ రెడ్డి వివరించారు. ఆలయ అభివృద్ధి పట్ల తన కృషిని కొనసాగిస్తానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు, రావులపల్లె ఉప సర్పంచ్ దుగ్గిరెడ్డి లక్ష్మిరెడ్డి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బుగ్గలేటి పల్లెలో రచ్చబండ కార్యక్రమం - కోటి సంతకాల సేకరణ



**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** చింతకొమ్మదిన్నె మండలం బుగ్గలపల్లె పంచాయతీ పరిధిలోని బుగ్గలేటిపల్లెలో వైద్య కళాశాలలను ప్రైవేటు పరం చేయడాన్ని వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రచ్చబండ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి గ్రామ ప్రజల నుంచి సంతకాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గూడా ప్రభాకర్ రెడ్డి, పరిశీలకులు నీలకంఠారెడ్డి, రామచంద్రయాదవ్, గూడా సదానంద రెడ్డి, గజ్జల లక్ష్మిరెడ్డి, కత్తి సుబ్బరాయుడు, బత్తల సుబ్బరాయుడు, బొల్లిశెట్టి హరీష్ తదితర నాయకులు పాల్గొన్నారు. గ్రామ ముఖ్య నాయకులు, మహిళలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## 10 మద్యం బాటిల్‌లు స్వాధీనం

### కేసు నమోదు చేసిన పోలీసులు

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల మండలం కవలకుంట్ల గ్రామం వద్ద ఎస్సీ కులానికి చెందిన మాదన బాలసుబ్బయ్య 52 సం"లు అనుమతి లేకుండా అక్రమంగా 10 మద్యం బాటిల్ లను తీసుకుని వెళుతుండగా మద్యం సీసాలు స్వాధీనం చేసుకొని అతనిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై కొండారెడ్డి తెలిపారు.

నేటి దినపత్రిక సూర్య www.suryaa.com
గత 19 సంవత్సరాలుగా దిగ్విజయంగా నడుపబడుతున్న
నేటి దినపత్రిక సూర్యకు
విలేకరులు కావలెను.
కడప జిల్లా : జమ్మలమడుగు, పెద్దముడియం, మైలవరం, తొండూరు, చక్రాయపేట, వి.ఎన్.పల్లి, గోపవరం
సంప్రదించాల్సిన నెంబర్లు :
9985763242, 8885763242,

సూర్య
www.suryaa.com
KADAPA కడప జిల్లా
సోమవారం
03 నవంబర్ 2025

# భక్తిశ్రద్ధలతో తులసి చెట్టు పూజ



**పులివెందుల, మేజర్‌న్యూస్:** పులివెందల పట్టణ పరిధిలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ ఆవరణలో ఆదివారం కార్తీక మాసాన్ని పురస్కరించుకుని భక్తిశ్రద్ధలతో తులసి చెట్టు కు గీతా తన కుటుంబ సభ్యులతో పూజలు నిర్వహించారు. వాటిలో భాగంగా ముందుగా తులసి బృందావనానికి పసుపు రాసి పుష్పాలతో దీపాలతో అలంకరించి ధూప దీప నైవేద్యాలతో పూజలు నిర్వహించారు.

**తులసి చెట్టు పూజ విశిష్టత**

శ్రావణమాసంలో లక్ష్మీదేవిని మహిళలందరూ నియమ నిష్టలతో పూజిస్తారు. అలాగే తులసి చెట్టుకు కూడా ప్రత్యేకంగా పూజ చేస్తారు. అయితే.. తులసి కోటను మామూలుగా పూజించకుండా శ్రావణ మాసంలో ప్రత్యేకంగా పూజిస్తే ధనాకర్షణ పెరుగుతుందని ప్రముఖ జ్యోతిష్య నిపుణులు చెబుతున్నారు. శ్రావణ మాసంలో ముత్తైదువులందరూ లక్ష్మీదేవిని పూజిస్తారు. విష్ణువుకు ప్రీతికరమైన మాసం ఇది. అలాగే మహిళలు మంగళగౌరీ వ్రతం, వరాల తల్లి వరలక్ష్మీ దేవి వ్రతాలను ఆచరిస్తారు. అంతేకాకుండా శ్రావణ మాసం మొత్తం తులసి కోట వద్ద ఉదయం, సాయంత్రం మహిళలు పూజలు చేస్తారు. అయితే.. మామూలుగా కాకుండా శ్రావణ మాసంలో తులసి పూజ చేస్తే అద్భుతమైన ఫలితాలు కలుగుతాయని నమ్మకంతో పూజిస్తారు.

# ముస్లిం ఐక్యవేదిక కార్మిక సంఘం సభ్యుల ఎంపిక





**పులివెందుల, మేజర్‌న్యూస్:** ముస్లిం ఐక్య వేదిక రాష్ట్రకార్మిక సంఘం అధ్యక్షుడు ఇమామ్ భాష ఆదేశాల మేరకు జిల్లా కమిటీ పులివెందుల నియోజకవర్గ ముస్లిం ఐక్యవేదిక సభ్యులను ఎంపిక చేయడం జరిగింది. పులివెందుల నియోజకవర్గం కార్మిక సంఘం అధ్యక్షునిగా షేక్ ఫయాజ్ ప్రధాన కార్యదర్శిగా బాబా ఫక్రుద్దీన్, ఎగ్జిక్యూటివ్ నెంబర్ లు గా హబిబుల్లా, మహమ్మద్ అలీ, నియోజకవర్గ సెక్రటరీగాఅసిఫ్, మరియు ఉపాధ్యక్షులుగా మహబాషాను ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమపై నమ్మకంతో ముస్లిం ఐక్యవేదిక కార్మిక సంఘంలో స్థానం కల్పించినందుకు ముస్లిం ఐక్యవేదిక అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

# కంపచెట్లతో నిండిన కేసీ రహదారి

**పంట పొలాలకు వెళ్లాలంటే ఇబ్బంది**
**కంపచెట్లను తొలగించాలని రైతుల వినతి**



**దువ్వూరు, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన దువ్వూరు లోని కేసీ కెనాల్ నుండి ఇడమడక గ్రామం వరకు, అలాగే దువ్వూరు నుండి చింతకుంట గ్రామ సమీపంలోని పిచ్చపాడు కమాండ్ల వరకు కేసీ కెనాల్ రహదారికి ఇరువైపులా కంపచెట్లతో రహదారి కనపడకుండా నిండుకోని పోయిందని కేసీ కెనాల్ ఆయకట్టు రైతులు పేర్కొంటున్నారు. ఈ పనులు వెంటనే చేపట్టాలని అధికారులకు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ రహదారి గుండా వెళ్లడానికి ఆయకట్టు రైతులకు చాలా ఇబ్బందిగా ఉంది. కనుక అధికారులు స్పందించి కేసీ కెనాల్ రహదారి వెంట ఉండే కంపచెట్లను తొలగించాలని అయా గ్రామాల రైతులు కోరుచున్నారు. కేసీ కెనాల్ కింద పంటలు నూర్పిళ్ళు జరుగుతే పంట దిగుబడులు ఇంటికి చేర్చుకోవాలంటే చాలా ఇబ్బందులు పడతామని ముందుగానే రోడ్డుకు ఇరువైపులా ఉన్న కంప చెట్లను తొలగించాలని రైతులు అధికారులకు కోరుతున్నారు.

# బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఉచిత వైద్యం దూరం చేస్తున్న కూటమి ప్రభుత్వం

**ప్రభుత్వ మెడికల్ కాలేజ్‌లు ప్రైవేట్ పరం కాకుండా సంతకాలతో అడ్డుకుంటాం**
**నారేపల్లి కొండ్రెడ్డిపల్లి లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం**
**.వైఎస్ఆర్సీపీ వేముల మండల కన్వీనర్ నాగెళ్ళ సాంబశివరెడ్డి,వేముల జడ్పీటీసీ కోకటం వెంకటబయపు రెడ్డి,**
**ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ,మాజీ పీసీబీ సభ్యులు మరక శివకృష్ణరెడ్డి**



**వేముల మేజర్‌న్యూస్:** బడుగు బలహీన వర్గాల ప్రజలకు మధ్య తరగతి కుటుంబాలకు ఉచిత వైద్యం అందించే ప్రభుత్వ మెడికల్ కాలేజీలను,కూటమి ప్రభుత్వం ప్రజలకు దూరం చేస్తుంది అని,ప్రభుత్వ మెడికల్ కాలేజ్ లు ప్రైవేట్ పరం కాకుండా సంతకాలతో అడ్డుకుంటాం అని మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వేముల మండలంలో నారేపల్లి, కొండ్రెడ్డి పల్లి గ్రామాలలో వైసీపీ కోటి సంతకాల ప్రజా ఉద్యమంను వైఎస్ఆర్సీపీ వేముల మండల కన్వీనర్ నాగెళ్ళ సాంబశివరెడ్డి, వేముల జడ్పీటీసీ కోకటం వెంకటబయపు రెడ్డి, ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ, పీసీబీ సభ్యులు మరక శివకృష్ణ రెడ్డి, మాజీ సర్పంచ్ వర్ర నారాయణ రెడ్డి, లక్ష్మీరెడ్డి, నాగెళ్ల పవన్ విశ్వేశ్వర రెడ్డి,రవీంద్ర రెడ్డి,మల్లికార్జున రెడ్డి,రాజారెడ్డి, శివారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం సాయంకాలం ఈ కార్యక్రమంను చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ఆర్సీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఆదేశాలతో రాష్ట్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ కోటి సంతకాల ప్రజా ఉద్యమం కార్యక్రమంను నారేపల్లి, కొండ్రెడ్డి పల్లిలో చేపట్టాం అని అన్నారు. రాష్ట్రంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కోటి సంతకాలలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరం చేయడాన్ని వ్యతిరేకిస్తూ సంతకాలను సేకరిస్తున్నాం అని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గత కొన్ని రోజుల నుంచి కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమంలో వేముల మండలంలో కోటి సంతకాల కార్యక్రమంను చేపట్టాం అని అన్నారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకించాలని వారు పిలుపునిచ్చారు. బడుగు, బలహీనవర్గాల ప్రజల ఉన్నతి కోసం మన వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలో కొత్తగా 17 మెడికల్ కాలేజీలను నిర్మాణానికి పూనుకుందన్నారు. వీటిలో 7 పూర్తి అయ్యాయని, రాష్ట్రంలో అభివృద్ధే జరగలేదంటూ కూటమి నాయకులు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరోగ్యశ్రీ కింద అందించే సేవలు బంద్ అయ్యాయని అన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ జరగకుండా ఆపేందుకు కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని తమ అధినేత వైఎస్ జగన్మోహన రెడ్డి చేపట్టారన్నారు. అందులో భాగం గా సంతకాల సేకరణ చేపట్టామని వారన్నారు, అన్ని గ్రామాలలో ప్రజలు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమం ను విజయవంతం చేస్తున్నారు అని,ముందుగా ఆయా గ్రామాలలో రచ్చబండ కార్యక్రమం ను చేపట్టారు. అంతకు ముందు వైఎస్ఆర్సీపీ వేముల మండల కన్వీనర్ నాగెళ్ళ సాంబశివరెడ్డి, వేముల జడ్పీటీసీ కోకటం వెంకటబయపు రెడ్డి,ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ,మాజీ పిసిబి సభ్యులు మరక శివ కృష్ణారెడ్డి, లను గ్రామాల ప్రజలు వైఎస్ఆర్సీపీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో వైస్ ఎంపీపీ నరసింహ రెడ్డి,మల్ రెడ్డి, ఎంపీటీసీ రామచంద్ర రెడ్డి,వెంకట రమి రెడ్డి,మాజీ సర్పంచ్ వర్ర నారాయణ రెడ్డి,లక్ష్మీ రెడ్డి,మల్లిఖార్జున రెడ్డి,వర్ర రవీంద్ర రెడ్డి,కిరణ్ కుమార్ రెడ్డి,యువ నాయకులు రామిరెడ్డి ప్రవీణ్ కుమార్ రెడ్డి,రాఘవ రెడ్డి,భూమయ్య గారి పల్లి మధు రెడ్డి, యువజన విభాగం కార్యనిర్వాహక సభ్యులు చల్లా సునీల్ కుమార్, బీసీ విభాగం ప్రధాన కార్యదర్శి సుదర్శన్, శ్రీనివాసులు రెడ్డి,శివ ప్రసాద్ రెడ్డి,రాజారెడ్డి,శివ రెడ్డి,గోపాల్ రెడ్డి,మురళి,వెంకట రెడ్డి,బాలగంగిరెడ్డి,మాజీ సర్పంచ్ రామచంద్ర,రవీంద్ర రెడ్డి,రామసుబ్బారెడ్డి, నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అసమర్ధకు నిదర్శనం జోగి రమేష్ అరెస్ట్

**వైసీపీ రాష్ట్ర ఎస్ఇసి సభ్యుడు సత్యసాయినాథ్ శర్మ**



**కమలాపురం, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో కల్తీ మద్యం కేసులో రాష్ట్ర మాజీ మంత్రి జోగి రమేష్ ను అరెస్ట్ చేయడం కుటమి ప్రభుత్వ అసమర్ధకు నిదర్శనమని వైసీపీ రాష్ట్ర ఎస్ ఇసి సభ్యుడు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ అన్నారు, కమలాపురంలో ఆదివారం సాయంత్రం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు తనపై వచ్చిన ఆరోపణలకు సంబంధించి సిబిఐ చేత విచారణ చేయాలని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ వేసిన మరుసటిరోజే పోలీసులు జోగి రమేష్ అరెస్ట్ చేయడం గమనిస్తే కూటమి ప్రభుత్వ డొల్లతనం బయటపడుతోందన్నారు, తెలుగుదేశం పార్టీ తరఫున పోటీ చేసిన అభ్యర్థి, జయ చంద్రారెడ్డి ఆయన వెంట చంద్రబాబు నాయుడుతో కలిసి పార్టీ కండువా కప్పించుకున్న జనార్ధన రావు ఇద్దరు కలిసి చేస్తున్న కల్తీ మధ్య వ్యాపారంలో వైసీపీ నాయకులను బాధ్యులను చేయడం చూస్తుంటే రాష్ట్ర ప్రభుత్వ పనితీరు హాస్యాస్పదంగా మారిందన్నారు, అధికార పార్టీలోని నేతలు కల్తీ మధ్యానికి బాధ్యులు అయితే వారి చేత రాష్ట్ర మాజీ మంత్రి జోగి రమేష్ పై అసత్యపు ఆరోపణలు చేపించి అరెస్టు చేపించడం కూటమి ప్రభుత్వ చేతకాని తనానికి నిదర్శనంగా నిలుస్తోందన్నారు, ప్రస్తుతం వైసీపీ నాయకుల పట్ల కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న తీరును గమనిస్తుంటే ఈ ప్రభుత్వం ఎవరి మీద అయితే కక్షగడుతుందో వారిని అరెస్టు చేయడానికి ఎన్ని తప్పుడు దారులు ఎంచుకుంటుందో ప్రజలు గమనిస్తూనే ఉన్నారన్నారు, గతంలో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇలాంటి ఆలోచనలు చేసి ఉంటే తెలుగుదేశం పార్టీలోని నాయకులందరినీ ఇలాంటి కేసులలో ఇరికించి జైలు పాలు చేసి రాజకీయ జీవితానికి దూరం చేసే వారన్నారు, జగన్మోహన్ రెడ్డి మంచి మనసుతో నిజాయితీగా పరిపాలన చేసాడు కాబట్టి ఈరోజు కూటమి ప్రభుత్వంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు తమ మనుగడ కొనసాగించగలుగుతున్నారన్నారు, రాష్ట్రంలో పరిపాలన రోజురోజుకు విఫలమై దిగజారుతున్న కూటమి ప్రభుత్వం తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి వైసీపీ నాయకుల అరెస్టును బూచిగా చూపుతోందన్నారు, రాష్ట్రంలో కల్తీ మద్యం కేసులో వైసీపీ నాయకులను బాధ్యులుగా చేసి తన అసమర్ధతను ప్రభుత్వం నిరూపించుకుందన్నారు, మాజీ మంత్రి జోగి రమేష్ కల్తీ మద్యం కేసులో ఎటువంటి తప్పు చేయలేదు కాబట్టి తనపై కూటమి ప్రభుత్వం కక్షగట్టి చేపిస్తున్న ఆరోపణలకు ధీటుగా ధైర్యంగా సిబిఐ విచారణ చేయాలని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం నందు పిటిషన్ వేసారన్నారు, కల్తీ మద్యం కేసులో సిబిఐ విచారణ చేస్తే రాష్ట్ర ప్రభుత్వం కక్షపూరితంగా కల్తీ మద్యం కేసులో ఇరికిస్తున్న విషయాన్ని సిబిఐ బహిరంగం చేస్తుందన్న భయంతో జోగి రమేష్ ను అరెస్టు చేశారన్నారు, చంద్రబాబు నాయుడు 16 సంవత్సరాల ముఖ్యమంత్రి అనుభవం కేవలం వైసీపీ నాయకుల అక్రమ అరెస్టుకు మాత్రమే ఉపయోగిస్తున్నాడని ఆయన ఎద్దేవా చేశారు, రాజకీయాలకతీతంగా జోగి రమేష్ అరెస్టును ముక్తకంఠంతో అందరూ ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు..

# విద్యుత్తు అదనపు లోడును క్రమబద్ధీకరించుకోవాలి : విద్యుత్ శాఖ ఏడీఏ శ్రీకాంత్

దువ్వూరు, మేజర్‌న్యూస్: మైదుకూరు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో గృహావసరాలకు వాడుతున్న విద్యుత్తు సర్వీసు మీద ఉన్న అదనపు లోడును డిసెంబర్ నెల చివరి వరకు ఉన్న 50 శాతం రాయితీ అవకాశంతో క్రమబద్ధీకరించుకోవాలని విద్యుత్‌శాఖ సబ్‌డివిజన్ అధికారి శ్రీకాంత్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొంటూ మైదుకూరు నియోజకవర్గ పరిధిలోని దువ్వూరు,మైదుకూరు,ఖాజీపేట,చాపాడు, వనిపెంట సెక్షన్‌లలో విద్యుత్ వినియోగదారులు ఇంటి అవసరానికి వాడుతున్న సర్వీసు మీద ఉన్న అదనపు లోడును 50 శాతం రాయితీతో డిసెంబరు నెల 31వ తేదీ లోపు క్రమబద్ధీకరించుకోవాలని ఆయన సూచించారు. జూలై 31వ తేదీతో ముగిసిన ఈ సౌలభ్యాన్ని ప్రజలకు మరికొంత కాలం అందుబాటులోకి ఉండాలనే ఉద్దేశ్యంతో డిసెంబరు నెల వరకు పొడిగించడం జరిగిందన్నారు. కావున ప్రజలు గమనించి, మీ గ్రామానికి సంబంధించిన విద్యుత్తు ఏ.ఈని వెంటనే సంప్రదించి ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన పేర్కొన్నారు . దువ్వూరు మైదుకూరు , ఖాజీపేట,చాపాడు మండలాల్లోని వినియోగదారులకు గడచిన నెల మొదటి వారంలో ఇచ్చిన విద్యుత్తు బిల్లుల చెల్లింపులకు అక్టోబర్ 31వ తేదీతో ముగిసినందున ప్రజలు గమనించి సోమవారం నుండి చెల్లింపులకు ముందుకు రావాలని ఆయన కోరారు. ఇంకా ఆలస్యం చేస్తే రోజుకు అపరాధ రుసుం , వడ్డీ తో పాటు మా సిబ్బంది విద్యుత్తు సరఫరా తొలగించే అవకాశం ఉందని ఆయన తెలిపారు. బకాయిలు ఉన్న ఎస్సీ, ఎస్టీ కాలనీల వినియోగదారులు తప్పక విద్యుత్ ఛార్జీలు చెల్లించాలని ఆయన కోరారు .